


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 02-09-2020 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 307 పేజీలు : 8 వెల : 1 రూపాయి



# ఇక సెలవు

## ముగిసిన ప్రణబ్ అంత్యక్రియలు

## ప్రణబ్‌కు ప్రముఖుల నివాళి



దిల్లీ : భారత మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ అంత్యక్రియలు పూర్తయ్యాయి. దిల్లీలోని లోధి శ్మశానవాటికలో ప్రణబ్ ముఖర్జీ భౌతికకా యానికి అంతిమ సంస్కారాలు పూర్తిచేశారు. కుటుంబ సంప్రదాయం ప్రకారం ఆయనకు అంతిమ సంస్కారాలు నిర్వహిం చారు. సైనిక లాంఛనాలతో అంతిమ వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ప్రణబ్ పార్థివ దేహంపై సైనికులు జాతీయ పతాకం ఉంచారు. కొవిడ్ నిబంధనల ప్రకారమే ఈ కార్యక్రమం పూర్తి చేశారు. అనారోగ్యంతో పోరాడుతూ తుదిశ్వాస విడిచిన మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీకి ప్రముఖులు నివాళులర్పించారు. దిల్లీ 10 రాజాజీ మార్గ్‌లోని ప్రణబ్ నివాసంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్,ఉపరాష్ట్రపతి

తరువాయి 2లో..







## రెండేళ్ల వరకు మారటోరియం

# పొడిగింపు!

న్యూఢిల్లీ : దేశంలో కరోనా లాక్‌డౌన్ కారణంగా ఆర్థిక కార్యకలాపాలు స్తంభించిన విషయం విదితమే. ఈ ఏడాది మార్చి నుంచి ఆగస్టు వరకు మారటోరియం కొనసాగించారు. సెప్టెంబర్ నుంచి మారటోరియం ఎత్తివేయ డంతో తిరిగి లోన్ల ఈఎంఐలు కట్టాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కరోనా కారణంగా లక్షలాది మంది ఉపాధి, ఉద్యోగావకాశాలు కోల్పోయారు. తీసుకున్న లోన్లకు ఈఎంఐలు కట్టలేని పరిస్థితులు తలెత్తాయి. ఈ క్రమంలో మారటోరియం సమయంలో వడ్డీ మాఫీ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. రుణాల మారటోరియం రెండేళ్ల వరకు పొడిగించే అవకాశం ఉందని కేంద్ర ప్రభుత్వం తరపున వాదిస్తున్న సొలిసిటర్



జనరల్ తుషార్ మెహెతా సుప్రీంకోర్టుకు తెలిపారు. మారటోరియం పొడిగింపునకు సంబంధించి బ్యాంకులతో ఆర్బీఐ చర్చలు జరుపుతుందని, ఇక కేంద్రం కూడా ఆర్థిక సంస్థలతో చర్చలు జరుపుతూ ఏకాభిప్రాయం కోసం కృషి చేస్తున్నట్లు

తరువాయి 2లో..

# ఉచిత విద్యుత్ పథకంలో కీలక మార్పులు

- ఇకపై సబ్సిడీ నగదు నేరుగా రైతుల ఖాతాల్లోకే
- మార్గదర్శకాలు విడుదల చేసిన ఏపీ ప్రభుత్వం

అమరావతి: వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సరఫరా పథకంలో ఏపీ ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. ఇకపై ఉచిత విద్యుత్ సబ్సిడీని నెలవారీ నగదు రూపంలో రైతులకు ప్రభుత్వం చెల్లించనుంది. దీనిలో భాగంగా వ్యవసాయ కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. వినియోగం మేరకు వచ్చిన బిల్లులను రైతులే డిస్కంలకు చెల్లించేలా కార్యాచరణ రూపొందించింది. ఈ మేరకు వ్యవసాయ ఉచిత విద్యుత్ నగదు బదిలీ పథకం మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది.

నవరత్నాల్లో భాగంగా ఉచిత విద్యుత్తుకు రూ.8400 కోట్లు ఖర్చవుతోందని ప్రభుత్వం పేర్కొంది. ఈ పథకం కోసం రాష్ట్రంలోని సుమారు 18 లక్షల రైతులకు ఏటా 12వేల మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను సరఫరా చేస్తున్నట్లు వివరించింది. రాబోయే 30 ఏళ్ల పాటు రైతులపై భారం పడకుండా ఉచిత విద్యుత్ పథకం అమలుకు కసరత్తు చేస్తున్నట్లు తెలిపింది. మరోవైపు పగటిపూట 9 గంటల ఉచిత విద్యుత్

తరువాయి 2లో..

## ప్రతి పార్లమెంటు నియోజకవర్గానికి

# ఒక నైపుణ్యాభివృద్ధి కళాశాల

## నైపుణ్యాభివృద్ధి కాలేజీల ఏర్పాటుపై సీఎం జగన్ సమీక్ష



అమరావతి : నైపుణ్యాభివృద్ధి కాలేజీల నిర్మాణం కోసం స్థలాల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. భవనాల నిర్మాణం అత్యంత నాణ్యంగా ఉండాలని, ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని అధికారులనకు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి పార్లమెంటు నియోజకవర్గానికి ఒక నైపుణ్యాభివృద్ధి కళాశాల ఉండేలా మొత్తం రాష్ట్రంలో 30 కళాశాలల నిర్మాణం దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నైపుణ్యాభివృద్ధి కళాశాలల ఏర్పాటు, తీసుకుంటున్న జాగ్రత్తలపై మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. సీఎం క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మాట్లాడుతూ.. ఉత్తమ మానవ వనరులను పరిశ్రమలకు అందించడంలో, పారిశ్రామికాభివృద్ధిలో ఈ కాలేజీలు కీలక పాత్ర

తరువాయి 2లో..

# కేంద్ర ఎన్నికల కమిషనర్‌గా రాజీవ్ కుమార్



న్యూఢిల్లీ: కేంద్ర నూతన ఎన్నికల కమిషనర్‌గా మాజీ ఆర్థిక శాఖ కార్యదర్శి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరిం చారు. ఆసియా అభివృద్ధి బ్యాంకు ఉపాధ్యక్షపదవికి ఆగస్టులో రాజీనామా చేసిన ఆయనను అంతకు ముందున్న ఎన్నికల కమిషనర్ అశోక లవాసా స్థానంలో నియమించారు. ఈ సందర్భంగా రాజీవ్ కుమార్‌కు పలువురు ఉన్నతాధికారులు, రాజకీయ ప్రముఖులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

ఏప్రిల్ 29న ఆర్థిక శాఖ

తరువాయి 2లో..




# రాష్ట్రానికే తలమానికంగా విమ్స్ ఆసుపత్రి

## పార్లమెంటు సభ్యులు వి.విజయసాయిరెడ్డి

విశాఖపట్నం : విశాఖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (విమ్స్) ఆసుపత్రిని రాష్ట్రానికే తలమానికంగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చర్యలు చేపడుతున్నారని పార్లమెంటు సభ్యులు వి.విజయసాయిరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, విశాఖ పార్లమెంటు సభ్యులు ఎమ్.వి.వి. సత్య నారాయణలతో కలసి సందర్శించారు. ఆసుపత్రిలో గల సౌకర్యాలు, వసతులు, అందిస్తున్న చికిత్స లను క్షుణ్ణంగా పరిశీలిం చారు. వార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తిరుపతిలోని టిమ్స్, గుంటూరులో వున్న ఎయిమ్స్ ఆసుపత్రులకు మించి అన్నిరకాల చికిత్సలు, ఆధునిక వసతులతో కూడిన ఆసుపత్రిగా తీర్చిదిద్దే లక్ష్యంతో అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. దివంగత రాజశేఖరరెడ్డి గారు ప్రారంభించిన ఈ ఆసుపత్రి తరువాతి

తరువాయి 8లో..



# రానున్న నెలన్నర రోజులు కీలకం : జిల్లా కలెక్టర్ జె.నివాస్




శ్రీకాకుళం : జిల్లాలో కోవిడ్ దృష్ట్యా రానున్న నెలన్నర రోజులు అతి కీలకమని భావిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జె నివాస్ అన్నారు. మంగళవారం నగరంలో కంటెంట్మెంట్ జోన్లలో పోలీసు సూపరింటెండెంట్ అమిత్ బర్దార్ తో కలిసి జిల్లా కలెక్టర్ నివాస్ పర్యటించారు. హాయతినగర్, ఫాజుల్ బేగ్ పేట, హడ్కో కాలనీ, చల్లవీధి తదితర ప్రాంతాల్లో పర్యటించి ఆరోగ్య కార్యకర్తలు, వాలంటీర్లు చేపడుతున్న సర్వే లను పరిశీలించారు. సర్వే లో చేపట్టవలసిన అంశాలను గూర్చి ప్రశ్నించారు. ఈ సందర్భంగా మీడియాతో కలెక్టర్ నివాస్ మాట్లాడుతూ ప్రతి రోజు శ్రీకాకుళం నగరంలో రెండు వందల నుండి 250 కేసులో వస్తున్నాయని అన్నారు. జిల్లాలో గత రెండు రోజులు రోజుకు వెయ్యి కేసులు నమోదు అయ్యాయన్నారు. 25 రోజుల్లో కేసుల సంఖ్య రెట్టింపు కాగలదని భావిస్తున్నామని, ఈ తరుణంలో రానున్న ఒకటిన్నర నెలలు అతి కీలకంగా భావిస్తూ అందుకు తగిన చర్యలు చేపడుతున్నామని అన్నారు. కాంటైన్మెంట్ జోన్లలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బయటకు తిరగవద్దని కోరారు. మొబైల్ వాన్ల ద్వారా కూరగాయలు, తాగునీరు వంటి సౌకర్యాలు అందించే చర్యలు చేపడుతున్నామని ఆయన అన్నారు. లాక్ డౌన్ సడలింపు తరువాత జిల్లాలో కేసులు పెరుగుతున్న దృష్ట్యా ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని అన్నారు. ఆసుపత్రుల్లో బెడ్ల సంఖ్య దృష్ట్యా హోమ్ ఐసోలేషన్ కు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. వైరస్ నివారణ లో భాగంగా స్లమ్ ప్రాంతాల్లో 20 వేల మందికి ఫేస్ షీల్డ్ లను పంపిణీ చేయుటకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. వాలంటీర్లు అందరికీ ఫేస్ షీల్డ్ లు పంపిణీ చేశామని ఆయన అన్నారు. పరీక్షలు పెంచడానికి చర్యలు చేపట్టామని, శ్రీకాకుళంలో రోజుకు 9 వందల వరకు రాపిడ్ టెస్టులు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. 24 గంటల్లో ఫలితాలు వెల్లడికి ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. ప్రజలు అనవసరంగా బయటకు తిరగవద్దని కోరారు. కరోనా లక్షణాలు కనిపించగానే తెలియజేయాలని, త్వరగా రావడం వలన ప్రాణాపాయ స్థితి ఉండదని గ్రహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. శ్రీకాకుళం నగరంలో 144 సెక్షన్ విధించారు జరిగిందని, నలుగురు కంటే ఎక్కువ మంది ఎక్కడా ఉండరాదని చెప్పారు. శ్రీకాకుళం, పలాస, సోంపేట, మెలియాపుట్టి, పొందూరు, రాజాం ప్రాంతాల్లో కేసులు అధికంగా నమోదవుతున్నట్లు చెప్పారు. యువత ఒకే చోట గుమిగూడుతున్నారని, ఇది వైరస్ వ్యాప్తికి దారితీస్తుందని పేర్కొన్నారు. ఇంట్లో పెద్ద వయసు వారికి ప్రమాదమని యువత గ్రహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో లో నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య, రెవిన్యూ డివిజనల్ అధికారి ఈట్ల కిషోర్, పట్టణ పర్యవేక్షణ అధికారి టి.వేణుగోపాల్, ప్రత్యేక అధికారులు టి వివి ప్రసాద్, ప్రసాద్, తాహసిల్దార్ వై వి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 7వ వార్డులో వైఎస్సార్ పెన్షన్లు పంపిణీ



మధురవాడ : మహా విశాఖ జోన్ 1 పరిధి 7 వ వార్డులో వైఎస్సార్ ఆసరా పెన్షన్లు మంగళవారం పంపిణీ చేశారు.

వాలంటర్లు తో కలిసి వైసీపీ నాయకులూ ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు నేరుగా పెన్షన్లు అందజేశారు. అనంతరం నేతలు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం వచ్చిన దగ్గిర నుండి లబ్ధిదారులకు ఇళ్లకు వాలంటీర్లు నేరుగా వెళ్లి వారి చేతికే పెన్షన్ను అందిస్తున్నామని అలాగే ప్రతినెలా పెన్షన్ తీసుకున్నవారితో పాటు కొత్తగా వచ్చిన లబ్ధిదారులకు కూడా పంపిణీ చేశామని తెలిపారు.

కరోనా లాంటి సంక్షోభ సమయంలో కూడా సంక్షేమ పథకాల విషయంలో ప్రభుత్వం వెనుకడుగు వేయడంలేదనీ తెలిపారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పోతిన శ్రీనివాసరావు, నాయకులు పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, పిళ్ళా సూరిబాబు, పీస రామారావు, పిళ్లా వెంకటరమణ, పోతిన రాంబాబు, పోతిన అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బి.కింతాడలో కొత్త పింఛన్లు పంపిణీ



దేవరాపల్లి : మండలంలోని బోయలకింతాడ గ్రామంలో 8 రకాల కొత్త పింఛన్ లను మంగళవారం పంపిణీ చేసినట్లు మాజీ సర్పంచ్, వైసీపీ మండల యువజన విభాగం అధ్యక్షులు బూరె బాబురావు తెలిపారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బూడి ముత్యాలనాయుడు సహకారంతో బోయలకింతాడ గ్రామానికి నూతనంగా వివిధ రకాల 8 పెన్షన్లు మంజూరు జరిగాయన్నారు.

లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, స్థానిక శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ బూడి ముత్యాల నాయుడు కు స్థానిక నాయకులు, దేవరాపల్లి మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు బూరె బాబురావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలెంటర్లో పాల్గొన్నారు.

# పేదల పెన్నిధి.. సంక్షేమ సారథి డాక్టర్ 'వైఎస్సార్'

*- ప్రభుత్వ ముఖ్యసలహాదారు అజేయ కల్లం - 108 ఆరోగ్యయోధులకు ఘనసత్కారం*

*- ఏపీ మద్యవిమోచన ప్రచార కమిటీ ఆధ్వర్యంలో దివంగత వైఎస్సార్ కు ఘననివాళులు*



గుంటూరు : ప్రభుత్వం ఉండేది ప్రజల కోసం. ప్రభుత్వాధినేతలు పని చేయాల్సింది ప్రజల కోసం. అధికారంలో ఉండేది ఏ పార్టీ అయినా కావచ్చు. కాని, అంతిమ లక్ష్యం మాత్రం ప్రజా ప్రయోజనమే అయ్యిండాలని దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అనేవారని ప్రభుత్వ ముఖ్యసలహాదారు అజేయ కల్లం అన్నారు. మంగళవారం స్థానిక హిందూ ఫార్మశీ కళాశాల ఆడిటోరియంలో ఏపీ మద్యవిమోచన ప్రచార కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 11వ వర్ధంతి సభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. కార్యక్రమంలో తొలుతగా మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ మృతికి సంతాపంగా కొద్దిసేపు మౌనం ప్రకటించారు. అనంతరం మద్యవిమోచన ప్రచార కమిటీ ఛైర్మన్ వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షతన అతిథులతో జ్యోతిప్రజ్వలనగావించారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు అలంకరించి నివాళులర్పించారు. సభకు మద్యవిమోచన ప్రచార కమిటీ ఛైర్మన్ వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించగా.. అజేయ కల్లం తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ దివంగత వైఎస్సార్ సంక్షేమ పాలకుడని, సుపరిపాలనా సేవకుడని కొనియాడారు.

క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను అర్థం చేసుకుని, అధినేతగా అధికారాన్ని అందుకోవడానికి ముందు, ప్రజల సమస్యలను లోతుగా అధ్యయనం చేసిన నాయకుడు వైయస్సార్ అని కీర్తించారు. 1997లో ఏపీలో ఏడువేల మంది రైతులు ఆత్మహత్య చేసుకోవడానికి ప్రధాన కారణం అప్పులు పెరిగిపోవడమేనని... విద్య, వైద్యం, సాగునీటి సమస్యలేనని తాము అప్పట్లో నివేదిక అందజేసినట్లు గుర్తుచేశారు. అందులో భాగంగానే ఆరోగ్యశ్రీ, 108, ఫీజు రీయింబర్స్ మెంట్ రూపకల్పన దివంగత వైఎస్ఆర్ చేతులమీదుగా జరిగాయని వివరించారు.

గుంటూరు జిల్లా కలెక్టర్ శ్యామూల్ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ.. 108 సర్వీసుల ఆరోగ్యయోధులు కోవిడ్ ఆపత్కాలంలో కష్టపడి, తెగువతో పనిచేసి లక్షలాది ప్రాణాలు నిలబెట్టారని అభినందించారు. అరబిందో 108 సర్వీసుల సీఈఓ సాయిస్వరూప్ మాట్లాడుతూ కోవిడ్ ఆపత్కాలంలో 108 అంబులెన్స్ సర్వీసుల ద్వారా 1.42 లక్షల కేసుల బాధితులను, 82వేల మంది సాధారణ రోగులను తరలించినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ ఏడాదిలో 108 ద్వారా నాలుగు వేల కొత్త ఉద్యోగాలు కల్పించారని చెప్పారు.

ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ... మంచిని మెచ్చుకోలేని ప్రతిపక్షం ఉన్నా లేనట్టేనని... విమర్శల్ని సైతం పాజిటివ్ తీసుకునే వ్యక్తిత్వం డాక్టర్ వైఎస్ఆర్ ది అని చెప్పారు. ఎమ్మెల్యే మద్దాళి గిరి మాట్లాడుతూ దివంగత వైఎస్ఆర్ పారిశ్రామిక అభివృద్ధికి బీజాలేశారన్నారు. పేదల స్థితిగతులు తెలిసినందునే అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల కోసమే ప్రభుత్వం అని ప్రకటించారని గుర్తుచేశారు.

గుంటూరు తూర్పు ఎమ్మెల్యే ముస్తాఫా మాట్లాడుతూ.. పరిపాలన, ప్రజాసంక్షేమం విషయంలో వైఎస్ నిర్ణయాలు దేశానికే మార్గదర్శకాలయ్యాయని అన్నారు. చిలకలూరిపేట ఎమ్మెల్యే విడదల రజని మాట్లాడుతూ రాష్ట్రాన్ని దివంగత వైఎస్ నడిపించిన తీరు.. జాతీయస్థాయిలో మనల్ని ఎంతో గర్వించేలా చేసిందని గుర్తుచేశారు. చైతన్య గోదావరిగ్రామీణ బ్యాంకు చైర్మన్ టి.కామేశ్వరరావు మాట్లాడుతూ దివంగత వైఎస్ భౌతికంగా దూరమైనా పథకాల రూపంలో బతికే ఉన్నారని తెలిపారు.

కీర్తన ట్రస్టు అధినేత మేరుగ విజయలక్ష్మి మాట్లాడుతూ.. దివంగత వైఎస్ స్ఫూర్తి ఎప్పటికీ విలువల బాటలో నడిపిస్తూనే ఉంటుందన్నారు. మద్యవిమోచన ప్రచార కమిటీ చైర్మన్ లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ఆర్ ముఖ్యమంత్రి హయాంలో జనవిజ్ఞాన తరఫున కోరిన వినతులన్నీ అమలుచేసి పథకాల రూపంలో ప్రజలకు మేలు చేశారని.. పలు ఆశక్తికర ఘటనలను ప్రస్తావించి జ్ఞప్తికి తెచ్చుకున్నారు. రాష్ట్రంలో ఉత్తమ సేవలందించిన 28మంది 108 సేవల ఆరోగ్యయోధులకు సన్మానం చేసి ప్రభుత్వ ప్రసంశాపత్రం, మెమొంటో అందించారు.

కార్యక్రమంలో గుంటూరు ఎక్సైజ్ డీసి అరుణ్ రావు, ప్రభుత్వ అధికారులు, నేతలు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# ఇక సెలవు



నాయుడు, ప్రధాని నరేంద్ర మోదీ నివాళులర్పించారు. అంతకుమందు రక్షణ శాఖ మంత్రి రాజనాథ్ సింగ్, త్రిదళాధిపతి జనరల్ బిపిన్ రావత్, త్రివిధ దళాధిపతులు, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కూడా ప్రణబ్‌కు నివాళి అర్పించిన వారిలో ఉన్నారు. అనంతరం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, కేంద్ర మంత్రి హర్షవర్ధన్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, కేంద్ర కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబా, భాజపా జాతీయాధ్యక్షుడు జె.పి.నడ్డా, భాజపా నేత జ్యోతిరాధిత్య సింధియా, కాంగ్రెస్ నేత గులాం నబీ ఆజాద్ సహా పలు పార్టీలకు చెందిన నాయకులు, ఇతర ప్రముఖులు ప్రణబ్ చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. మరికొందరు ప్రముఖులు సైతం ప్రణబ్‌కు చివరిసారి వీడ్కోలు పలికేందుకు ఆయన నివాసానికి చేరుకుంటున్నారు. కరోనా నేపథ్యంలో భౌతిక దూరం వంటి జాగ్రత్తలు పాటించేలా అన్ని ఏర్పాట్లు చేశారు.

అనంతరం ఉదయం 11 నుంచి 12 గంటల మధ్య ప్రణబ్ ముఖర్జీ పార్థివదేహాన్ని సందర్శించేందుకు ప్రజలను అనుమతించనున్నారు.తదనంతరం గార్డ్ ఆఫ్ హానర్ కార్యక్రమం నిర్వహించనున్నారు. కొవిడ్ నిబంధనలను పాటిస్తూ ప్రణబ్ భౌతికకాయాన్ని శ్మశాన వాటికకు తరలించనున్నారు. గన్ క్యారేజీపై కాకుండా సాధారణ అంబులెన్సులో శ్మశాన వాటికకు తీసుకెళ్లనున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు లోధి శ్మశాన వాటికలో సైనిక లాంఛనాలతో ప్రణబ్ అంత్యక్రియలు జరగనున్నాయి. కరోనా వైరస్ వ్యాప్తి దృష్ట్యా సురక్షిత దూరం, ఇతర నిబంధనలు పాటించేలా అన్ని ఏర్పాట్లు చేశారు.

## రెండేళ్ల వరకు మారటోరియం పొడిగింపు!

తుషార్ మెహెతా కోర్టుకు విన్నవించారు. రుణాల తాత్కాలిక నిషేధ సమయంలో వడ్డీని పరిగణించవచ్చని కేంద్రం పేర్కొంది. ఈ విషయంలో న్యాయంగా ఆలోచించాలని కేంద్రానికి సుప్రీంకోర్టు సూచించింది. విచారణను ఎక్కువ ఆలస్యం చేయదలుచుకోలేదని కోర్టు స్పష్టం చేసింది. బుధవారం పూర్తిస్థాయిలో వాదనలు వింటామని జస్టిస్ అశోక్ భూషణ్ ధర్మాసనం తెలిపింది. పిటిషన్‌పై విచారణను కోర్టు రేపటికి వాయిదా వేసింది.

ఈ కేసులో ప్రధానంగా మారటోరియం వ్యవధిలో రుణాలపై వడ్డీ చెల్లింపులు ఉండరాదని, వడ్డీపై వడ్డీని వసూలు చేయరాదన్న అంశాలను సుప్రీం కోర్టు పరిశీలిస్తున్న విషయం తెలిసిందే. కరోనా వైరస్ నేపథ్యంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) అన్ని రకాల రుణాలపై 6 నెలల మారటోరియం వెసులుబాటును కల్పించిన సంగతి విదితమే. అయితే ఈ వ్యవధిలో వాయిదా వేసుకున్న ఈఎంఐలపైనా బ్యాంకర్లు వడ్డీ వసూలు చేస్తున్నారని ఆగ్రా వాసి గజేంద్ర శర్మ అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్ వేశారు.

## ఉచిత విద్యుత్ పథకంలో కీలక మార్పులు

అందించేందుకు వీలుగా రూ.1,700కోట్లతో కొత్త సబ్‌స్టేషన్ల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించినట్లు ప్రభుత్వం పేర్కొంది. కేంద్రం సూచనలకు అనుగుణంగానే ఉచిత విద్యుత్‌కు నగదు బదిలీ పథకం అమలుకు నిర్ణయించినట్లు వెల్లడించింది. 2021-22 ఆర్థిక సంవత్సరం నుంచి రైతుల ఖాతాల్లోకి నగదు బదిలీ చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.

## ప్రతి పార్లమెంటు నియోజకవర్గానికి ఒక నైపుణ్యాభివృద్ధి కళాశాల

పోషిస్తాయన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కాలేజీల్లో కోర్సులు, పాఠ్యప్రణాళిక తయారీపై సీఎం ఆరాతీశారు. కాలేజీల కోసం ఇప్పటివరకు దాదాపు 20 చోట్ల స్థలాల గుర్తించినట్లు సీఎం జగన్‌కు అధికారులు వెల్లడించారు. మిగిలిన చోట్ల కూడా చురుగ్గా స్థలాల ఎంపిక ప్రక్రియ చేస్తున్నామని అధికారులు తెలిపారు. ఈ వివిధ రకాల కోర్సులకు సంబంధించిన పాఠ్యప్రణాళికను సిద్ధంచేశామని పేర్కొన్నారు. ఫినిషింగ్ స్కిల్‌కోర్సులు, ప్రత్యామ్నాయ ఉపాధి కోర్సులు.. ఇలా రెండు రకాలుగా స్కిల్ కాలేజీల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. మొత్తం 162కి పైగా కోర్సుల ద్వారా ఈ కాలేజీల్లో నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వనున్నట్లు, ఇందులో 127 కోర్సులు ఫినిషింగ్ స్కిల్స్, 35 ప్రత్యామ్నాయ ఉపాధి కోర్సులు ఉన్నాయని అధికారులు వెల్లడించారు. పరిశ్రమల అవసరాలపై సర్వే చేసి దాని ప్రకారం కోర్సులను నిర్ణయించామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అధికారులు తెలిపారు. పాఠ్యప్రణాళిక తయారీలో 4 అంతర్జాతీయ సంస్థల భాగస్వామ్యం తీసుకున్నామని, సింగపూర్ పాలిటెక్నిక్, జీఐజెడ్, వాన్ హాల్ లారెన్‌స్టైన్ (యూనివర్శిటీ ఆఫ్ అప్లైడ్ సైన్సెస్), డిపార్ట్ మెంట్ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ భాగస్వామ్యాన్ని తీసుకున్నామని తెలిపారు. అలాగే మరో 23 ప్రఖ్యాత సంస్థల భాగస్వామ్యం, వారితో ఎంఓయూలకు సిద్ధమయ్యామని, మరో 35 సంస్థలతో చర్చలు నడుస్తున్నాయని అధికారులు వివరించారు. ల్యాబ్ ఏర్పాట్లు, పాఠ్యప్రణాళికలో వీరి సహకారం తీసుకుంటున్నామన్నారు. ఎంఓయూలకు సిద్ధమైన వాటిలో డెల్, హెచ్‌పీ, టీసీఎస్, ఐబీఎం, బియోకాన్, టాటా తదితర కంపెనీలు ఉన్నాయన్నారు. అలాగే వ్యవసాయంలో ఉపయోగించే యంత్రాల వినియోగం, వాటి మరమ్మతులపైనా శిక్షణ ఇవ్వాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఆర్థికశాఖ అధికారులతో కూర్చుని నిర్మాణానికి ప్రణాళిక సిద్ధంచేసుకుని పనులు త్వరగా మొదలుపెట్టాలని సూచించారు. హై ఎండ్‌స్కిల్స్‌తోపాటు ప్రతి కాలేజీలో కూడా ఏసీలు, ప్లంబింగ్, భవన నిర్మాణం తదితర పనులపైన యువతకు శిక్షణ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశానికి మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి సహా, స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.అనంతరాము, స్పెషల్ సెక్రటరీ, మేనేజింగ్ డైరెక్టర్ అర్జా శ్రీకాంత్, ఏపీఎస్ఎస్‌డీసీ ఛైర్మన్ చల్లా మధుసూదన్ రెడ్డి ఇతర అధికారులు హాజరయ్యారు.

## కేంద్ర ఎన్నికల కమిషనర్‌గా రాజీవ్ కుమార్

కార్యదర్శి పదవికి రాజీనామా చేసిన ఆయనను పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ సెలక్షన్ బోర్డు(పీఈఎస్‌బీ) ఆసియా అభివృద్ధి బ్యాంకు ఛైర్మన్‌గా నియమించింది. అయితే రాజీవ్ కుమార్ 1984లో జార్?ండ్ కేడర్ బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధి?కారి. ఆయనకు అనేక రంగాలైన పబ్లిక్ పాలసీ, అడ్మినిస్టేషన్‌గా 30 ఏళ్లకు పైగా అనుభవం ఉంది. అదే విధంగా ఆయన మాస్టర్స్ ఇన్ పబ్లిక్ పాలసీ అండ్ సస్టైనబిలిటీతో పాటు బీఎస్సీ, ఎల్ఎల్‌బీ డిగ్రీల్లో ఆయన పట్టభద్రులు.

# ఆర్టీసీ షాపుల అద్దెలు మాఫీ చేయండి - ఆవాలమూర్తి

కాకినాడ : ఆర్.టి.సి. బస్టాండ్ పరిధిలో ఉన్న షాపులు మరియి క్యాంటిన్స్ తాలూకు అద్దెలను చెల్లించుకోలేని స్థితిలో తామంతా ఉన్నామని రాష్ట్రప్రభుత్వం తమ సమస్యలను పరిగణలోనికి తీసుకుని అద్దెలను మాఫీచేయుఖల్సిందిగా విజ్ఞప్తిచేసారు. తూర్పుగోదావరి జిల్లా ఎ.పి.ఎస్. ఆర్టిసి స్టాల్స్ మరియు క్యాంటిన్స్ కాంట్రాక్టర్స్ సంక్షేమ సంఘ అత్యవసర సమావేశం సోమవారం మధ్యాహ్నం కాకినాడ ఆర్.టి.సి. బస్టాండ్ ఎదురుగా ఉన్న విష్ణుప్రియా హెూటల్‌లో జిల్లా కార్యదర్శి ఎమ్. రత్నరాజు అధ్యక్షతన జరిగింది. సంఘ జిల్లా గౌరవాధ్యక్షులు ఆవాలమూర్తి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా స్టాల్స్ మరియు క్యాంటిన్స్ సుమారు 250దాకా ఉన్నాయని అద్దెలు చెల్లించాల్సిందిగా అధికారులు నోటీసులు ఇవ్వడంపట్ల ఆందోళన వ్యక్తంచేస్తూ మార్చినెల నుండి నేటివరకు లాక్‌డౌన్‌వల్ల ఏవిధమైన ఆదాయం రాలేదని ప్రభుత్వం లాక్‌డౌన్ సమయంతో పాటు ఈ సంవత్సరాంతంవరకు అద్దెలను మాఫీచేయాల్సిందిగా సమావేశంలో సభ్యులనుండి విజ్ఞప్తులను స్వీకరించామని కావున ఈ అంశంపై ప్రభుత్వ ప్రత్యేక దృష్టిపెట్టి సానుకూల స్పందనను వెలువరిస్తారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఆర్.టి.సి. అధికారులు అద్దెలను చెల్లించాల్సిందిగా ఒత్తిడి చేస్తున్నారని ప్రభుత్వ పరంగా తాము ఏవిధమైన నిర్ణయాలు తీసుకోలేమని చెల్లించిన అద్దెలు తరువాత ప్రభుత్వ అనుమతితో తిరిగి పొందే వీలుంటుందన్న అధికారుల వాదనను ఆయన అభ్యంతరం తెలుపుతూ ఇతర రాష్ట్రాలలో వ్యాపారస్తులకు అనుకూలంగా ఆయా ప్రభుత్వాలు సానుకూల స్పందన వ్యక్తంచేసిందని గుర్తుచేసారు.

జిల్లా కార్యదర్శి ఎమ్. రత్నరాజు ఎంతోశ్రమతో సభ్యులతాలూకు సమస్యలను మంత్రివర్యులు పేర్నినాని దృష్టికి తీసుకువెళ్ళారని ఆయన సానుకూలంగా స్పందించినప్పటికి ఆర్.టి.సి. అధికారులనుండి ఏవిధమైన ఊరట కలిగించే ఆదేశాలు రాకపోవడం బాధిస్తోందని చెప్పారు. ఆర్.టి.సి. అధికారుల ఒత్తిడిమేరకు బస్టాండులో తమతమ వ్యాపారాలను ప్రారంభించామే తప్ప ఏవిధమైన ఆదాయం పొందకపోవడమేకాక సిబ్బంది జీతాలు చెల్లించలేని ఆర్థిక ఇబ్బందులలో కొట్టుమిట్టాడుతున్నామన్నారు.

# మాస్క్‌లు ఆవిష్కరించిన మంత్రి అవంతీ

భీమునిపట్నం : కరోనా అనే వైరస్ మనకి సోకాకుండా ఉండటానికి కవచంలా ఉపయోగించే మాస్క్ ను వై.యస్.ఆర్.విద్యార్థి విభాగం నాయకులు నమ్మి లక్ష్మణ్ రావు ఆధ్వర్యంలో మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావు చేతుల మీద ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో వై.ఎస్.ఆర్.విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు బి.కాంతారావు, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి రాంభుక్త ప్రభాకర్ నాయుడు విద్యార్థి విభాగం నాయకులు సంజయ్ చందక రాజశేఖర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



# 71 మందికి వైద్య పరీక్షలు



కొయ్యూరు : కొయ్యూరు మండలం రేవళ్ల గ్రామంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 71 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు రాజేంద్రపాలెం వైద్యాధికారి ధీరజ్ కుమార్ తెలిపారు. రాజేంద్రపాలెం పిహెచ్‌సిలో 11 మందికి కరోనా పరీక్షలు చేశామన్నారు. ప్రస్తుతం జ్వరాలు తగ్గుముఖం పట్టాయని వైద్యాధికారి తెలిపారు. ప్రతి ఒక్కరూ కరోనా వ్యాధి పట్ల జాగ్రత్త వహించాలన్నారు. అత్యవసరం తప్ప బయటకు రావద్దన్నారు. బయటకు వచ్చే వారు తప్పనిసరిగా మాస్క్‌లు ధరించి భౌతిక దూరం పాటించాలన్నారు.


ignou THE PEOPLE'S UNIVERSITY
**INDIRA GANDHI NATIONAL OPEN UNIVERSITY**
Visakhapatnam Regional Centre
ఇగ్నో ప్రజల విశ్వవిద్యాలయం

**ADMISSION NOTIFICATION FOR JULY 2020 CYCLE**

ONLINE ADMISSION

*P.G. Programmes* ✦ M.A: ● English ● Hindi ● History ● Economics ● Philosophy ● Public Administration ● Political Science ● Sociology ● Distance Education ● Tourism & Travel Management ● Rural Development ● Gandhi & Peace Studies ● Gender & Development Studies ● Development Studies ● Education. ✦ M.Com ✦ MSW ✦ MTTM & many more...

*Degree Programmes* ✦ B.A. ✦ B.Com ✦ B.Sc ✦ BLIS ✦ BSW ✦ BTS

*P.G. Diploma / Diploma / P.G. Certificate / Certificate Programmes* ● Urban Planning & Development ● Applied Statistics ● Aquaculture ● Critical Care Nursing ● Journalism & Mass Communication ● Agriculture Policy ● Disaster Management ● Human Rights ● Tourism Studies ● International Business Operations ● Teaching of English ● Rural Development ● Nutrition & Health Education ● Women Empowerment & Development ● Business Skills ● Guidence ● Nutrition & Child Care ● Environmental Studies ● Functional English ● Food & Nutrition ● HIV & Family Education ● Educational Management & Administration ● APDF ● Energy Technology Management ● NGO Management ● Information Technology ● Communication & IT Skills ● Animal Welfare ● Dairy Technology ● Occupational Health & many more...

Direct entry to Management Specialisation PG Diplomas in ● Human Resource Management ● Financial Management ● Operations Management ● Marketing Management ● Financial Markets Practice. Any Graduate is eligible without Entrance Test.

Other Programmes MBA (Banking & Finance), Specialised B.Com and M.Com also offered in collaboration with the ICAI, ICSI for Company Secretary, Chartered Accountant & Cost Accountant candidates.

Admission Form to be filled online at https://ignouadmission.samarth.edu.in

Fee Exempted for SC / ST Candidates for Selected Programmes.
Interested Candidates can visit the IGNOU website or Regional Centre for more details & list of Programmes.

Contact for more details : IGNOU REGIONAL CENTRE, 2nd Floor, VUDA Complex, Ushodaya Junction, MVP Colony, Visakhapatnam-530017. ✆ 0891-2511200 / 300 / 400, ✉ rcvisakhapatnam@ignou.ac.in www.ignou.ac.in or www.rcvishakhapatnam.ignou.ac.in

STUDY CENTRES: Dr. L. Bullayya College, Visakhapatnam, Ph: 0891-2746293; MVR College, Gajuwaka, Ph: 9866661136; Ideal College, Kakinada, Ph: 0884 -2358515; Government Arts College, Rajahmundry, Ph: 0883-2433002 ; SKBR College, Amalapuram, Ph: 9989027808; SGCSR College, Rajam, Ph: 9491816025; MRPG College, Phoolbaugh, Vizianagaram. Ph: 9440999986, CR Reddy College, Eluru, Ph : 9491175498

Last Date for submission of forms :15.09.2020


# మాజీ రాష్ట్రపతి, రాజనీతిజ్ఞుడుని, జర్నలిస్ట్‌ని దేశం కోల్పోయింది : ఏఐఎన్ఈఎఫ్



విజయవాడ : భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ పాత్రికేయుడు భారత రత్న ప్రణబ్ ముఖర్జీ మరణం పట్ల అల్ ఇండియా న్యూస్ పేపర్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఎఐఎన్ఈఎఫ్) ఒక ప్రకటనలో ప్రగాఢ సంతాపం తెలిపింది.

ఫెడరేషన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సీహెచ్.పూర్ణచంద్రరావు నేడిక్కడ ఒక ప్రకటన లో ప్రణబ్ ముఖర్జీ గొప్ప రాజకీయ విలువ లున్న నేత అని, అధికారంలో ఉన్న కాంగ్రెస్ కి ఎదురైన సమస్యల ను పరిష్కరించి ట్రబుల్ షూటర్ గా ప్రసిద్ధి చెందిన ప్రణబ్ దాదా జర్నలిస్ట్ కూడా అయినందున జర్నలిస్టుల సమస్యల పట్ల సానుకూలం, జర్నలిస్టులను గౌరవించడం బాగా తెలిసిన గొప్ప నీతిజ్ఞుడని పూర్ణచంద్ర రావు ప్రస్తుతించారు.

ఒక ఆర్థిక వేత్త, రాజనీతిజ్ఞుడు, జర్నలిస్టుని దేశం కోల్పోయిందన్నారు.

# దేశ రాజకీయలలో అపర చాణిక్యుడు ప్రణబ్ ముఖర్జీ

## రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణకుమారి



విశాఖపట్నం : భారతదేశ 13వ రాష్ట్రపతి భారత దేశ రాజకీయ చరిత్రలో సుమారు అర్ధ శతాబ్దం పాటు రాజకీయాల్లో అపర చాణిక్యుడు స్వర్గీయ ప్రణబ్ ముఖర్జీ అని అన్నారు ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పేడాడ అరుణ కుమారి మంగళవారం ఉదయం నగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రణబ్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సుమారు రెండు దఫాలు కేంద్రమంత్రిగా ఆర్థిక మరియు వాణిజ్య శాఖ మరియు రాష్ట్రపతిగా మంత్రులుగా చేశారు ఇంద్ర గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఆమెకు అనుచరుడిగా కొన్నేళ్లపాటు కాంగ్రెస్ పార్టీలో కొనసాగారు రాజకీయంలో పార్టీలకతీతంగా అన్నీ ఉన్న స్థానాలను అధిరోహించన ఇలాంటి వ్యక్తి మరణవార్త వినగానే మమ్మల్ని కలిచివేసింది ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు ఈ కార్యక్రమంలో సింఖ సుధా గంగాధర్ మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ రద్దు పై గళమెత్తిన ఉపాధ్యాయులు

## అధికారులు, ప్రజాప్రతినిధులకు వినతులు



చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ కి వినతి పత్రం అందజేస్తున్న ఏపిటిఎఫ్ నాయకులు



తహశీల్దార్‌కి రవికుమార్ కు వినతి పత్రం అందజేస్తున్న పిఆర్‌టియు నాయకులు

చోడవరం : సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలంటూ ఉపా ధ్యాయ సంఘాలు గళమెత్తారు. ఈ సందర్భంగా రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు మంగళవారం మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టి, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులకు వినతి పత్రాలను అందజేశారు. ఏపీటీఎఫ్ నాయకుల ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, తహసీల్దార్ రవికుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షులు టీ త్రినాథ్, చోడవరం యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు జి శ్రీనివాస రావు, ఎం.మహాలక్ష్మి నాయుడు తదితరులు పాల్గొన్నారు. పిఆర్‌టియు శాఖ ఆధ్వర్యంలో తాసిల్దార్ రవికుమార్ కు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు జనరల్ సెక్రెటరీ గూనూరు శ్రీను, మండల టీం టి.రాజ్ కిరణ్, చంద్ర మౌళి, ఏ జై ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రికి కడప ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం!



కడప : రెండు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం సాయంత్రం కడప విమానాశ్రయం చేరుకున్న గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధుల నుండి ఘన స్వాగతం లభించింది. ఈ నెల 2వ తేదీన దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలో పాల్గొనే నిమిత్తం.. మంగళవారం సాయంత్రం 4 గంటలకు గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 4.45గంటలకు కడప విమానాశ్రయం చేరుకున్నారు. ముఖ్యమంత్రితో పాటుతో పాటు ఆయన సతీమణి వైఎస్ భారతి, ముఖ్య కార్యదర్శి ధనుంజయ రెడ్డి, కృష్ణ మోహన్, సహాయ వ్యక్తిగత కార్యదర్శి నాగేశ్వర రెడ్డి, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సి. హరికిరణ్ తో పాటు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ, జిల్లా ఎస్పీ అన్బురాజన్, కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి, రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, మాజీ మేయర్ సురేష్ బాబు ముఖ్యమంత్రికి పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సాయంత్రం 5.10 గంటలకు హెలికాప్టర్ లో ఇడుపులపాయ ఎస్టేట్ కు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ (రెవెన్యూ) గౌతమి, జాయింట్ కలెక్టర్ (సంక్షేమం) ధర్మ చంద్రా రెడ్డి, కడప నగరపాలక కమీషనర్ లవన్న, అసిస్టెంట్ కలెక్టర్ వికాస్ మర్మాట్, కర్నూల్ డిఐజి వెంకట్రామిరెడ్డి, కడప డిఎస్పీ సూర్యనారాయణ రెడ్డి, ఎస్.బి.డీఎస్పీ రతన్ కుమార్, జిల్లా ఫైర్ అధికారి భూపాల్ రెడ్డి, కమలాపురం, వల్లూరు తహశీల్దార్లు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ రాష్ట్రపతి ప్రణబ్ సేవలు దేశానికి మరువలేనివి

## కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శాంతకుమారి



అరకులోయ : అరకులోయ మండలంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎ.పి.పి.సి అధ్యక్షులు డాక్టర్ సాకే.శైలజానాథ్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు అరుకు పార్లమెంట్ జిల్లా ఇంచార్జి, పాచిపెంట శాంతకుమారి అధ్వర్యంలో భారత రత్న,మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ స్వర్గీయులు అవ్వడంతో అతని చిత్రపటానికి పూలమలాలు వేసి సంతాపం తెలియజేశారు. అలాగే వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ రాష్ట్రపతి ప్రణబ్ దేశానికి చేసిన సేవలు మరువలేమని, భారత దేశానికి 13వ, రాష్ట్రపతిగా ప్రణబ్ ముఖర్జీ జూలై 2012న, పని చేశారు. తన 6 దశాబ్దాల రాజకీయ జీవితంలో అతను భారత జాతీయ కాంగ్రెస్ లో సీనియర్ నాయకుడుగా ఉన్నారు కేంద్ర ప్రభుత్వం లో అనేక మంత్రిత్వ పదవులు నిర్వహించారు.రాష్ట్ర పతిగా ఎన్నిక కాకముందు అతను కేంద్ర ఆర్థిక మంత్రిగా 2009 నుండి 2012 వరకు తన సేవలు అందించారని, పార్టీలతో సంబంధం లేకుండా రాజకీయ వర్గాల్లో ప్రణబ్ ప్రత్యేక స్థానం ఉందని. మేధావిగా సంక్షోభం పరిష్క ర్తగా ఆయనకు ఎవ్వరూ సాటీ రారని రాజకీయ పక్షాలు అంటూ ఉంటాయని సంతాప సభలో కొద్దీ నిమిషాలు అతని ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో అరకులోయ మండల కార్యదర్శి సోమెలి సన్యాసి రావు, మండల సహాయ కార్యదర్శి గుబాయి ఆనందరావు, మండల యూత్ కార్యదర్శి వంతల డేవిడ్ నాయ కులు కార్య కర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ పూర్వ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ కి భక్త మార్కండేయ ట్రస్ట్ పద్మశాలిభవన్ ప్రగాఢ సంతాపం



విశాఖపట్నం : స్వర్గీయ పూర్వ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ యాభై ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో అనేక ఉన్నత పదవులు నిర్వహించిన ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి అని, దేశానికి ఆయన చేసిన సేవలు మరువ లేనిదని, ఆయన మృతి దేశానికే తీరని లోటని శ్రీ భక్త మార్కండేయ ట్రస్ట్, పద్మశాలి భవన్ అధ్యక్షులు కులుపాక సన్యాసిరావు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం సాయంత్రం శంకర మఠం రోడ్ లో ఉన్న పద్మశాలి భవన్ సమావేశ మందిరంలో చేనేత సమాచార్ మాస పత్రిక సంపాదకులు ఏ.వి.వి.ఎస్ మూర్తి( బాదంగిర్ సాయి) అధ్యక్షతన సంతాప సమావేశం నిర్వహించారు. స్వర్గీయ పూర్వ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ కి నివాళులు అర్పిస్తూ ట్రస్టు సభ్యులు కొద్ది నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా కులుపాక సన్యాసిరావు మాట్లాడుతూ ప్రణబ్ దాదా'గా సన్నిహితులు ఆత్మీయంగా పిలుచుకొనే 84 ఏళ్ల ప్రణబ్ ముఖర్జీ భారత రాజకీయాల్లో అత్యంత కీలక నేతల్లో ఒకరని, యాభై ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో అనేక ఉన్నత పదవులు నిర్వహించిన ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలిగా కొనియాడారు. కాంగ్రెస్‌లో వివాద పరిష్కర్తగా పేరు పొందారని తెలియజేశారు. కాకలు తీరిన రాజనీతిజ్ఞుడిని దేశం కోల్పోయిందని, 6 దశాబ్దాల రాజకీయ చరిత్రలో వివాదరహితుడన్నారు. భావితరాలకు మార్గదర్శకుడు, ఆదర్శప్రాయుడని చెప్పారు. ఆయన నిరాడంబరత, నిబద్ధత, నిజాయితీ అందరికీ మార్గదర్శకమన్నారు. భారత ఆర్థిక విధానాలు, రక్షణ విధానాల రూపకల్పనలో, దేశీయ, విదేశీ వ్యవహారాల రూపకల్పనలో ప్రణబ్ కృషి గొప్పదని తెలిపారు. ప్రణబ్ ముఖర్జీ మృతి దేశానికే తీరనిలోటని, ఆయన సేవలు సదా స్మరణీయ మన్నారు. ప్రణబ్ ముఖర్జీ కుటుంబసభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ భక్త మార్కండేయ ట్రస్ట్, పద్మశాలి భవన్ ఉపాధ్యక్షులు ఆలేటి కృష్ణారావు, టి. వెంకటేశ్వర్లు, వానపల్లి రవి కుమార్, కార్యనిర్వాహక కార్యదర్శి ఇమంది రమణ, కార్యనిర్వాహక సభ్యులు కోడి దాసు శ్రీనివాసరావు, బురిడి కళ్యాణి, అయ్యాంకల శ్రీనివాస్, ఆడారి తరుణ్ కుమార్, ప్రసాదుల అరుణ్ కుమార్, శ్రీనివాసు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

## వైసీపీ నాయకులు, మాజీ ఎంపీపీ చేకూరి



అచ్యుతాపురం : అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ అన్నమాటను నిలబెట్టుకోవడంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తి రాజు (కన్నబాబురాజు) తరువాతే ఎవరైనా అని వైసిపి నాయకులు, మాజీ ఎంపీపీ చేకూరి శ్రీనివాసురాజు అన్నారు.

మంగళవారం మండలంలో వెదురువాడ గ్రామంలో ఆయన కొత్తగా మంజూరైన పెన్షన్ (నగదు) ను ఆయన చేతులు మీదుగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే యు వి రమణమూర్తి రాజు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గంగూలి శ్రీను, వాలంటీర్ తదితరులు ఉన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### సంక్షోభ నిర్వాహకుడు

మాజీ రాష్ట్రపతి, సుదీర్ఘ అనుభవం గల రాజకీయవేత్త, పరిపాలనాదక్షుడు ప్రణబ్ ముఖర్జీ మరణం అత్యంత విచారకరం. క్యాబినెట్ మంత్రులుగా దీర్ఘకాలం సమర్థతను నిరూపించుకొని అత్యున్నత శ్రేణికి ఎదిగిన, రాజకీయవేత్తలలో ఒకరు పీవీ నరసింహారావు అయితే, మరొకరు ప్రణబ్ ముఖర్జీ. రాజకీయ దురంధరుడైన ప్రణబ్ చిన్న వయసులోనే ప్రపంచంలోని ఉత్తమ ఆర్థికమంత్రిగా ప్రశంసలు అందుకున్నారు. రక్షణ, ఆర్థికం, విదేశాంగం వంటి ఏ శాఖ అయినా ఎంతో బాధ్యతతో, సమర్థతతో నిర్వహించారాయన. ఎన్ని విభేదాలున్నా, పీవీ వలెనే రాజకీయ విభేదాల కు అతీతంగా మన్ననలు పొందిన ప్రణబ్ దేశ విధాన రూపకల్పనలో కొన్ని దశాబ్దాల పాటు కీలక పాత్ర పోషించారు.

మన్మోహన్ ప్రధానిగా ఉన్న సమయంలో ప్రణబ్ నిర్వహించిన పాత్ర మరింత విస్తృతమైనది. సోనియాగాంధీ తెరచాటు నుంచి సర్వం శాసిస్తున్నప్పటికీ ప్రత్యక్షంగా పాలనా నిర్వహణ సాధ్యం కాదు. మన్మోహన్ ఆర్థికవేత్త అనే అర్హతతో ప్రధాని అయ్యారే తప్ప పరిపాలన అనుభవం లేదు. దీంతో ప్రణబ్‌పైనే పాలన భారం పడింది. ప్రధాని కాకున్నా లోక్‌సభలో సభానాయకుడు ఆయనే. ఏ సంక్షోభం వచ్చినా ఆయనకే అప్పగించేవారు. దీంతో ఆయనకు సంక్షోభ నిర్వాహకుడిగా గుర్తింపు వచ్చింది. ఒక దశలో ఆయన 95 మంత్రివర్గ కమిటీలకు సారథ్యం వహించారం టే ఎంత భారం మోయవలసి వచ్చిందో అర్థం చేసుకోవచ్చు. 2009లో మళ్ళీ యూపీఏ అధికారానికి వచ్చినప్పుడు ఆయనకు ప్రధాని పదవి దక్కుతుందని ఆశించారు. కానీ కారణాలేవైనా మళ్ళీ మన్మోహన్‌సింగ్‌జీనే కొనసాగారు. దీంతో ఈ విశేష పాలనాదక్షుడికి న్యాయం జరగాలంటే రాష్ట్రపతి పదవే మిగిలింది!

. అప్పుడున్న కేంద్ర ప్రభుత్వ విధానం మూలంగా కమిటీ ఏ నిర్ణయమూ తీసుకోలేకపోయింది. ఉద్యమ వేడిలో ఉన్న తెలంగాణ సమాజంలో ఇది కొంత అసంతృప్తిని కలిగించింది. కానీ తెలంగాణ ఏర్పడిన తర్వాత ఉద్యమ నాయకుడే పరిపాలకుడు కావడాన్ని నిండు హృదయంతో ప్రణబ్ హర్షించారు. కేంద్ర మంత్రివర్గంలో చేరినప్పుడు కేసీఆర్ తెలంగాణ కోసం పడిన ఆరాటాన్ని ఆయన నిష్పాక్షిక వ్యాఖ్యానంలో చూడవచ్చు. భిన్న రాజకీయ భావజాలాలకు చెందిన వారు ప్రణబ్ ముఖర్జీని అభిమానిస్తుంటారు. కానీ ఆయన ఆర్‌ఎస్‌ఎస్ సమావేశాలకు హాజరుకావడం వివాదాస్పదమైంది. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలను గౌరవించాలనే విధానంగా దీనిని చూడవచ్చు. ఆయన నిర్ణయం వెనుకున్న అప్పటి రాజకీయ పరిస్థితులు భవిష్యత్తులో చర్చనీయాంశాలు అవుతాయి. ప్రణబ్ రాజకీయ జీవనయానం రాజకీయవేత్తలకు ఒక అధ్యయనాంశం!

## నేడు ప్రపంచ కొబ్బరి దినోత్సవం

శ్రీకాకుళం : కొబ్బరి పంటను ఎక్కువగా పండించే రాష్ట్రాల్లో మన రాష్ట్రం ఒకటి. మన రాష్ట్రంలో కొబ్బరి పంట 1,21,917 హెక్టార్లలో సాగు జరుగుతోంది. విస్తీర్ణంలో కేరళ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల తర్వాత మన రాష్ట్రం నాలుగో స్థానంలో ఉండగా, ఉత్పాదకతలో మొదటి స్థానంలో ఉన్నది. విస్తీర్ణంలో సగానికి పైగా ఉభయ గోదావరి జిల్లాల్లో మిగిలిన విస్తీర్ణం ఉత్తర కోస్తా, కృష్ణ ,గుంటూరు, చిత్తూరు జిల్లాలలో ఉన్నది. ఉత్పాదకతలో మన రాష్ట్రం ముందు ఉన్న దిగుబడిని ఇంకా పెంచడానికి చాలా అవకాశం ఉన్నది. సెప్టెంబర్ 2వ తేది ప్రపంచ కొబ్బరి దినత్సవం సందర్భంగా టెక్కలి ఉద్యానవన శాఖ సహాయ సంచాలకులు ఆర్.వి.వి.ప్రసాద్ కొబ్బరి అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలు, భవిష్యత్ కార్యాచరణను వివరించారు.

శ్రీకాకుళం జిల్లాలో కొబ్బరి పంట విస్తీర్ణం, దిగుబడి :

శ్రీకాకుళం జిల్లాలో మొత్తం 14,768 హెక్టార్ల విస్తీర్ణంలో కొబ్బరి పంట విస్తరించి ఉన్నది. ప్రధానంగా ఉద్దానం ప్రాంతం %--% పలాస, వజ్రపుకొత్తూరు, మందస, సోంపేట, కవిటి, కంచిలి, ఇచ్ఛాపురం మండలాలతో పాటు సంతబొమ్మాలి, కోటబొమ్మాలి, టెక్కలి, పోలాకి, రణస్థలం, గార మండలాల్లో కొబ్బరి పంట విస్తరించి ఉన్నది.

## జీఎస్టీ పరిహారం పూర్తిగా చెల్లించాలి.. ప్రధానికి సీఎం కేసీఆర్ లేఖ



హైదరాబాద్ : ప్రధాని నరేంద్ర మోదీకి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మంగళవారం లేఖ రాశారు. రాష్ట్రాలకు జీఎస్టీ పరిహారం పూర్తిగా చెల్లించాలని లేఖలో ప్రధానిని సీఎం కోరారు. కేంద్రం రుణం తీసుకుని రాష్ట్రాలకు పూర్తిగా పరిహారం ఇవ్వాలని కేసీఆర్ తన లేఖలో పేర్కొన్నారు. పరిహారం తగ్గించాలని తీసుకున్న నిర్ణయం ఉపసంహరించుకోవాలని కోరారు.

లేఖలోని సారాంశం.. నష్టం జరుగుతుందని తెలిసినా తెలంగాణ ప్రభుత్వం జాతీయ ప్రయోజనాల దృష్ట్యా జీఎస్టీ బిల్లును సమర్థించింది. మొట్టమొదలు స్పందించి అసెంబ్లీలో తీర్మానం చేసి పంపింది తెలంగాణ ప్రభుత్వమే అని గుర్తు చేశారు సీఎం. జీఎస్టీ ఫలాలు దీర్ఘకాలికంగా ఉండి.. రాబోయే రోజుల్లో మరిన్ని పెట్టుబడులు రావడానికి దోహదపడుతుందని అనుకున్నాం. సీఎస్టీని రద్దు చేసే సమయంలో పూర్తి పరిహారాన్ని అందజేస్తామని అప్పటి యూపీఏ ప్రభుత్వం హామీ ఇచ్చింది. రాష్ట్రాలు సీఎస్టీ పరిహారాన్ని తిరస్కరించాయి. సరిగ్గా ఇదే కారణంపై రాష్ట్రాల ఒత్తిడి మేరకు రెవెన్యూ నష్టాన్ని పూడ్చడానికి ప్రతి రెండు నెలలకోసారి పూర్తి జీఎస్టీ పరిహారం చెల్లించే విధంగా చట్టంలో కచ్చితంగా నిబంధన ఉన్నా.. జీఎస్టీ పరిహారం చెల్లింపులో జాప్యం కొనసాగుతోంది. ఏప్రిల్ నుంచి రాష్ట్రాలకు జీఎస్టీ పరిహారం అందలేదు. కొవిడ్-19 కారణంగా 2020,ఏప్రిల్ లో తెలంగాణ 83 శాతం రెవెన్యూను నష్టపోయింది. అదే సమయంలో రాష్ట్రాల అవసరాలు, పేమెంట్ల భారం పెరిగిపోయింది. మార్కెట్ బారోయింగ్స్ ద్వారా, వేస్ అండ్ మీన్స్ అడ్వాన్స్‌లు, ఓవర్ డ్రాఫ్ట్ ల ద్వారా ఈ పరిణామాల నుంచి గట్టెక్కాల్సి వచ్చింది. దేశ ఆర్థిక వ్యవస్థ, విత్త విధానం కేంద్రం చేతుల్లో ఉన్న కారణంగా రాష్ట్రాలు విధిగా కేంద్రంపై ఆధారపడే పరిస్థితులు నెలకొన్నాయి. మార్కెట్ బారోయింగ్‌లకు కేంద్రంపై ఆధారపడాల్సి వస్తుంది. ఇది సమాఖ్య స్ఫూర్తికి పూర్తి విరుద్ధమని సీఎం లేఖలో పేర్కొన్నారు.

## లడఖ్ ఉద్రిక్తతపై చైనా ఎంబసీ ప్రకటన

న్యూఢిల్లీ : లడఖ్‌లోని వాస్తవాధీన రేఖ వెంట ఉన్న పరిస్థితిపై భారత్‌లోని చైనా రాయబార కార్యాలయం స్పందించింది. తాజాగా పాన్‌గాంగ్ సో వద్ద నెలకొన్న ప్రతిష్టంభనపై ఎంబసీ ఓ ప్రకటన చేసింది. పాన్‌గాంగ్ సో దక్షిణ ప్రాంతంలో ఎల్ఏసీ వద్ద భారతీయ దళాలు ఉల్లంఘనలకు పాల్పడినట్లు చైనా రాయబార కార్యాలయం ఆరోపించింది. ఈ విషయంపై భారత్‌తో చర్చించామని, ఫ్రంట్‌లైన్ దళాలను నియంత్రణలో ఉంచాలని, వారిని అదుపు చేయాలని కోరినట్లు రాయబార కార్యాలయ కాన్సులర్ జో రాంగ్ తెలిపారు. భారత్, చైనా మధ్య జరిగిన ఒప్పందాలను ఆగస్టు 31వ తేదీన భారతీయ దళాలు ఉల్లంఘించినట్లు డ్రాగన్ దేశం చెప్పింది. సరిహద్దుల్లోని రెక్విన్ పాస్ వద్ద కూడా ఉల్లంఘనలు జరిగినట్లు ఆరోపించింది. దీంతో మళ్లీ రెండు దేశాల సరిహద్దుల్లో ఉద్రిక్తత నెలకొన్నట్లు చైనా ఎంబసీ పేర్కొన్నది. లడఖ్‌లోని దీప్‌సాంగ్ పర్వత శ్రేణుల్లో.. ఎల్ఏసీ పెట్రోలింగ్ పాయింట్ 10 నుంచి 13 మధ్య సుమారు వెయ్యి చదరపు కిలోమీటర్ల ప్రాంతాన్ని చైనా ఆక్రమించినట్లు భారతీయ అధికారులు చెబుతున్నారు.



(ఫైల్ ఫోటో)

## మా కుటుంబానికి జరిగింది దారుణం కన్నా క్రూరమైన చర్య : రైనా




న్యూఢిల్లీ: కొన్నిరోజుల క్రితం పంజాబ్‌లో తన కుటుంబానికి జరిగిన అన్యాయంపై భారత మాజీ క్రికెటర్ సురేశ్ రైనా ట్విటర్లో వరుస ట్వీట్లు చేశాడు. పంజాబ్‌లోని పఠాన్‌కోట్ జిల్లాలో దుండగుల దాడిలో తన మామ మరణించడంపై ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ ఘటనను అత్యంత భయానక, క్రూరమైన చర్యగా రైనా అభివర్ణించారు 'ఆ రోజు రాత్రి సరిగ్గా ఏం జరిగిందో ఇప్పటి వరకు మాకు తెలియదు. ఈ దారుణానికి ఎవరు పాల్పడ్డారు. ఈ కేసును తీవ్రంగా పరిగణించాలని నేను పంజాబ్ పోలీసులను అభ్యర్థిస్తున్నాను. మా వారిపై ఘోరమైన దాడికి పాల్పడినవారెవరో తెలుసుకోవాలనుంది. మళ్లీ ఇలాంటి నేరాలకు పాల్పడకుండా ఆ నేరస్థులపై కఠిన చర్యలు తీసుకోవాలి. మరిన్ని ఘోరాలు చేయడానికి అవకాశమివ్వొద్దు. 'అని పంజాబ్ సీఎం కెప్టెన్ అమరీందర్‌సింగ్‌ను ట్యాగ్ చేశాడు. 'పంజాబ్‌లో నా కుటుంబానికి జరిగింది భయంకరమైన దారుణం కన్నా ఘోరం. నా మామయ్యను చంపారు. మా మేనత్త, వారి ఇద్దరు కుమారులకు తీవ్రమైన గాయాలయ్యాయి. దురదృష్టవశాత్తు నా కజిన్ కూడా మృత్యువుతో పోరాడుతూ గత రాత్రి కన్నుమూశారు. మా అత్తయ్య పరిస్థితి ఇంకా విషమంగానే ఉండటంతో వెంటిలేటర్‌పై ఉన్నారు' అంటూ రైనా ట్వీట్ చేశాడు.

## మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ మరణం తీరని లోటు

### భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షుడు గంటానూకరాజు



భీమునిపట్నం : మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ మరణం తీరనీ లోటనీ భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షుడు గంటానూకరాజు అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో భీమిలి డివిజన్ టీడీపీ నాయకులు ఆధ్వర్యంలో నాయకులు ప్రణబ్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గంటానూకరాజు మాట్లాడుతూ ప్రణబ్ ముఖర్జీ మృతి చెందిన విషయం తెలిసిన వెంటనే తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాననీ చెప్పారు. కేంద్రం లో అనేక పదవులు చేపట్టిన ఆయన ఆర్థిక, రక్షణ,విదేశాంగ మంత్రి గా సేవలు అందించారనీ చెప్పారు. అందరి మన్ననలు పొందిన వ్యక్తి అనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కాసరపు నాగరాజు, మారోజు సంజీవకుమార్, సంకురుబుక్త జోగారావు, పైడిపల్లి ఎల్లయ్యమ్మ, గండిబోయిన పోలిరాజు, అప్పికొండ నూకరాజు, పైడిపల్లి నర్సింగ రావు, మట్టా దాసు, పుక్కళ్ళ ఎల్లారావు, సత్తరపు చిన్న వియ్యపు పోతురాజు, అల్లిపిల్లి చలపతి, కారి చిన్న, కె.ఎస్.ఆర్.కృష్ణారావతదితరులు పాల్గొన్నారు.

## 'నేతన్నలకు అండగా చేనేత సమాచార్'

### చేనేత సమాచార్ మాసపత్రిక ప్రత్యేక పున: ప్రారంభ సంచిక ఆవిష్కరణ



విశాఖపట్నం : చేనేత వర్గాల సమగ్ర సమాచార మాసపత్రిక 'చేనేత సమాచార్' చేనేత దినోత్సవ ప్రత్యేక పున: ప్రారంభ సంచికను సోమవారం శంకర మఠం రోడ్ లో ఉన్న పద్మశాలి భవన్ సమావేశ మందిరంలో చేనేత వర్గీయ ప్రముఖుల చేతులమీదుగా ఆవిష్కరించారు.చేనేత సమాచార్ మాస పత్రిక సంపాదకులు ఏ.వి.వి.ఎస్ మూర్తి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి పద్మశాలి భవనం అధ్యక్షులు కులుపాక సన్యాసిరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి కులుపాక సన్యాసిరావు మాట్లాడుతూ భారత దేశం లో వ్యవసాయం తరువాత ఉన్నతమైనది చేనేత రంగ మేనని, అటువంటి రంగంలో చేనేత కార్మికులు, కార్మిక కుటుంబాలు ఎన్నో సమస్యల్ని ఎదుర్కొంటున్నారని వారందరికీ వారధిగా ఈ పత్రిక ప్రయాణం సాగించి పనిచేయాలని తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. మిగిలిన వక్తలు మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాలుగా పత్రిక సంపాదకులు ఎ.వి.వి.యస్.మూర్తి (బాదంగీర్ సాయి) కళాకారుడుగా, కళాపోషకుడుగా, భారతదేశంలో ఒకే ఒక నాటక గ్రంథాలయం 'రంగసాయి నాటక గ్రంథాలయం' వ్యవస్థాపకుడిగా మా అందరికీ తెలుసునని ఈ పత్రికారంగంలో కూడా ఆయన విజయం సాధించాలని అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ భక్త మార్కండేయ ట్రస్ట్, పద్మశాలి భవన్ ఉపాధ్యక్షులు ఆలేటి కృష్ణారావు, టి. వెంకటేశ్వర్లు, వానపల్లి రవి కుమార్, కార్యనిర్వాహక కార్యదర్శి ఇమంది రమణ, కార్యనిర్వాహక సభ్యులు కోడి దాసు శ్రీనివాసరావు, బురిడి కళ్యాణి, అయ్యంకల శ్రీనివాస్, ఆడారి తరుణ్ కుమార్, ప్రసాదుల అరుణ్ కుమార్, శ్రీనివాసు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



దివంగత నేత, ఆరోగ్యశ్రీ ప్రదాత వై.ఎస్.రాజశేఖర రెడ్డి 11 వ వర్ధంతి సందర్భంగా పేదలకు భోజనాలు పంపిణీ చేస్తున్న వైసీపీ పార్టీ విశాఖపట్నం సిటీ మహిళ సెక్రటరీ, స్పందన వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు రీసు.అనురాధ, స్పందన వెల్ఫేర్ సొసైటీ సభ్యులు పద్మ, కనకరాజు, రామచంద్రరావు

## గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు



దేవరాపల్లి : కరోనా లక్షణాలతో ఉన్న గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని స్థానిక వైద్యధికారి ఎస్. లలితా తెలిపారు. ఇటీవల 32 మంది సభ్యులకు దేవరాపల్లి పి హెచ్ సి లో కరోనా వి ఎల్ ఎం కిట్స్ ద్వారా టెస్ట్ నిర్వహించడం జరిగిందన్నారు . ఇంకా ఎవరైనా కరోనా లక్షణాలు ఉండి టెస్ట్ చేయించుకోవాలనుకున్న వారుకి టెస్ట్ లు చేయనున్నారు.

టెస్ట్ లు కోసం కరోనా నిబంధనలు పాటిస్తూ పలు గ్రామాల్లో ఏ ఎన్ ఎం, ఆశా కార్యకర్తలను సంప్రదించి పేరు నమోదు చేసుకోవాలని కోరారు. గ్రామంలో నేటి నుంచి 28 రోజుల పాటు స్థానిక రామకోవిల వద్ద మెడికల్ క్యాంప్ కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నాగవంశీయుల కులానికి ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి



భీమునిపట్నం : నాగ వంశీ యుల కులానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు దిశగా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని నాగవంశం సంక్షేమ సంఘం విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు గాడు శ్రీను కోరారు. ఈ మేరకు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి గతంలో తన ఎన్నికల మ్యానిఫెస్టోలో భాగంగా తమ కులానికి ప్రత్యేక కార్పొరేషన్ ఇచ్చే అంశాన్ని పొందుపరిచినట్లు మంత్రికి తెలిపారు. దీనిపై స్పందించిన మంత్రి తక్షణమే ఆ వినతిపత్రం ను సీఎం ఓ కార్యాలయానికి మైలు ద్వారా పంపించారని వారు పేర్కొన్నారు.అంతేగాకుండా నాగవంశీయుల కులానికి ప్రత్యేక కార్పొరేషన్ వచ్చే దిశగా తన వంతుగా తీవ్ర ప్రయత్నం చేస్తానని మంత్రి ముత్తంశెట్టి హామీ ఇచ్చినట్లు వారు తెలియజేశారు. ఈ వినతి పత్రం ఇచ్చిన వారిలో రాష్ట్ర నాగవంశం సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు కంటుబోతు రాంబాబు, మొకర అప్పలనాయుడు, కె.పి సత్యన్నా రాయణ, బోని అప్పల నాయుడు. కె.పద్మనాభం, కంటుభుక్త ముత్యాల నాయుడు, రాంభుక్త ప్రభాకర్, నాగేష్, నాయుడు, అప్పికొండ అప్పల నాయుడు, పలువురు నాగ వంశీయులు పాల్గొన్నారు.

## సీపీఎస్ ను రద్దు చేసి

### పాత పెన్షన్ విధానం అమలు చేయాలి



అచ్యుతాపురం : సీపీఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని ఉపాధ్యాయ సంఘ నాయకుడు మోటూరు త్రినాథస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . సీపీఎస్ అమలులోకి వచ్చిన రోజైన సెప్టెంబరు 1 న పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయలు అందరు తమ ఇంటి వద్ద, కార్యాలయాలలో నిరసన దీక్షలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ కాంట్రిబ్యూటరీ పింఛన్ ఉద్యోగుల సంఘం (ఏపిసిపిఎస్ఈఎ) పిలుపు మేరకు నేడు (మంగళవారం) ఇంటిలో కుటుంబంతో నిరసన దీక్షలో పాల్గొనన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ముఖ్యమంత్రి జగనన్న తన ప్రజా సంకల్ప యాత్రలో ఇచ్చిన మాట ప్రకారం సీపీఎస్ ను రద్దు చేసి ఉద్యోగ ఉపాధ్యా యల కుటుంబాల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోవాలన్నారు.

# అయోధ్య రామ మందిరం నిర్మాణానికి
# గజపతినగరం గ్రామస్తులు 15,282 విరాళాల సేకరణ



అయోధ్య రామమందిర నిర్మాణం వేగవంతం కావాలని గజపతినగరం అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద పూజలు నిర్వహిస్తున్న హనుమాన్ యూత్ సభ్యులు

చోడవరం : అయోధ్య రామమందిరం నిర్మాణానికి తమ వంతు సహాయ సహకారాలు అందించేందుకు గాను మండలంలోని గజపతినగరం గ్రామస్తులు విరాళాలు సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఆగస్టు 5 అయోధ్య రామ మందిరం నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమం రోజున గ్రామంలో హనుమాన్ శోభాయాత్ర నిర్వహించి హుండీ ద్వారా 10, 502 రూపాయలు సేకరించగా, అనంతరం దాతలు 4, 780 రూపాయలను విరాళాల అందించారు. గ్రామం మొత్తం 15, 282 రూపాయలు విరాళం సేకరించినట్లు విశ్వహిందూ పరిషత్ గ్రామ కమిటీ, హనుమాన్ యూత్ అధ్యక్ష , కార్యదర్శులు కర్రి జగ్గారావు, వేగి నాగరాజు తెలిపారు. సేకరించిన నగదును విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బంకుపల్లి సత్యనారాయణ, పల్లా సత్యనారాయణ సూచన మేరకు అయోధ్య రామమందిర నిర్మాణం ట్రస్ట్ అకౌంట్లో సోమవారం జమ చేసినట్లు హనుమాన్ యూత్ కమిటీ సభ్యులు తెలిపారు. హిందువుల ఆరాధ్య దైవమైన రామ మందిర నిర్మాణం వేగవంతం కావాలని ఆకాంక్షిస్తూ గత ఏడాది నవంబర్ 22వ తేదీన శ్రీ రామ నామ కోటి లికిత మహా యజ్ఞ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. అలాగే అయోధ్య రామ మందిరం నిర్మాణానికి ప్రతి గ్రామం నుండి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించి రామకార్యం విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ గజపతినగరం గ్రామ కమిటీ సభ్యులు ఆడారి సోమేశ్వర రావు, రుద్రరాజు రాజశేఖర్, పొడుగు భాస్కర్ రావు, రాపేటి శ్రీను, బి శెట్టి నాగ శ్రీను, అభయాంజనేయ స్వామి కమిటీ చైర్మన్ కొణతాల మహేశ్వరరావు, దొడ్డి సాయి సూరి అప్పారావు, శిలపరశెట్టి శ్రీను, పిలా రాజు, స్థానిక మహిళా భక్తులు పాల్గొన్నారు.

# భారతీయ జీవిత భీమా రంగంలో దిగ్గజ సంస్థగా ఎల్ఐసి

*- 40 కోట్ల పైచిలుకు పాలసీదారులకు సేవలందిస్తున్న సంస్థ*
*- ప్రజల సొమ్ము.. ప్రజల సంక్షేమం కోసమే అన్నది ఎల్.ఐ.సీ నినాదం*
*- గత ఆర్థిక సంవత్సరం లో 2,82,352 పాలసీలతో విశాఖపట్నం డివిజన్ నెంబర్ -1*
*-ఎల్.ఐ.సీ విశాఖపట్నం సీనియర్ డివిజనల్ మేనేజర్ లక్ష్మీకాంత్ పట్నాయక్*



విశాఖపట్నం : బీమా రంగంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన భారతీయ జీవిత బీమా సంస్థ నేడు 65 వ సంవత్సరంలో అడుగిడింది. 1 సెప్టెంబర్ 1956 లో జాతీయం కాబడి అంచెలంచెలుగా ఎదిగి బీమారంగంలో దిగ్గజ సంస్థగా పేరు గాంచింది. 28.92 కోట్ల వ్యక్తిగత పాలసీలు, 11.36 కోట్ల సమూహ (గ్రూప్) పాలసీలతో మొత్తంగా 40కోట్ల పై చిలుకు పాలసీదార్లకు సేవలందిస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో పాలసీలలో 75.9%, మొదటి ప్రీమియంలో 68.74% మార్కెట్ వాటాని ఎల్ ఐ సీ కలిగి ఉంది. డెత్ క్లైయిమ్స్ ని పరిష్కరించడంలో ఎల్ ఐ సీ ముందు పీఠిన నిలుస్తోంది. నేటి కరోనా మహమ్మారి విలయతాండవం లో అసువులు బాసిన వారందరికీ ఇప్పటికే చెల్లింపులు జరిగాయి. డెత్ క్లైయిమ్స్ చెల్లింపుల్లో నామినీదార్లకు వారు సమర్పించవలసిన ప్రమాణ పత్రాలను 'మెయిల్' లో పంపినా, అనుమతించి పరిష్కారం చేయడం జరిగింది. అలాగే మెచ్యూరిటీ మరియు మనీ బ్యాక్ చెల్లింపుల్లో కూడా కొన్ని షరతులకు లోబడి ఆధార పత్రాలు తక్షణం సమర్పించక పోయినా, చెల్లింపులు చేసేం అని ఎల్ ఐ సీ విశాఖపట్నం డివిజన్ సీనియర్ డివిజనల్ మేనేజర్ లక్ష్మీకాంత్ పట్నాయక్ తెలియజేశారు. కోవిడ్-19 సందర్భంలో ప్రీమియాన్ని డిజిటల్ చెల్లింపుల్లో చేసే విధంగా సంస్థ చర్యలు తీసుకుంది. 2019-20 సంవత్సరానికి గాను రూ,1,59,770 కోట్ల రూపాయలను క్లైమ్స్ రూపంలో చెల్లించింది.జాతికి పునరంకితమవుతూ, 24 లక్షల కోట్ల రూపాయలు దేశాభివృద్ధికై ఖర్చు చేయడం జరిగింది. ప్రజల సొమ్ము ప్రజల సంక్షేమం కోసమే అన్న ఎల్ ఐ సీ నినాదాన్ని నిజం చేసినట్లయింది. 2019-20 సంవత్సరానికి గాను ?2,610 కోట్ల రూపాయలను ప్రభుత్వానికి డివిడెండ్ గా చెల్లించడం జరిగింది. ప్రీమియం చెల్లించడం లో పట్టదార్ల సౌకర్యార్థం ఎల్ ఐ సీ కొన్ని బ్రాంచి ల్లో పీ.ఓ.ఎస్ మెషీన్ లను కూడా ప్రవేశపెట్టడం జరిగింది. ఎంపిక చేసిన కొన్ని బాంక్ శాఖల్లో కూడా ప్రీమియం చెల్లించుకునేలా ఐ.డి.బి.ఐ బ్యాంకు, సిటీ యూనియన్ బాంక్ మరియు ఆక్సిస్ బ్యాంక్ ల తోను ఒప్పందం కుదుర్చుకుంది. నేటి తరానికి మరింత చేరువ కావడం కోసం ఈ టర్మ్ పాలసీలను, పెన్షన్ పాలసీలను మరీ ముఖ్యంగా కేన్సర్ బాధితుల కోసమని కేన్సర్ కవర్ పాలసీని ప్రవేశ పెట్టింది. ప్రధానమంత్రి వయవ్యందన పెన్షన్ ప్లాన్ కూడా ఆన్‌లైన్‌లో వయో వృద్ధుల కోసం లబి స్తుంది. తక్కువ ప్రీమియంతో చిన్న చిన్న చేతి వృత్తుల వారికి, డైలీ వర్కర్స్ కోసం కూడా మైక్రో ఇన్సూ రెన్స్ ద్వారా నిమ్న వృత్తుల వారికి బీమా సౌకర్యం కల్పిస్తోంది. ఎల్ఐసీ న్యూ మొబైల్ ఆప్ అని ఒక ఆప్ ని అభివృద్ధి పరిచి, ఆ ఆప్ ద్వారా అనేక సేవలు పొందే విధంగా చర్యలు తీసుకుంది. 20 బ్రాంచిలతో, 14 సాటిలైట్ ఆఫీస్ లతో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో విస్తరించిన విశాఖపట్నం డివిజన్ కూడా ఇతోధికంగా సేవలందిస్తూ పాలసీదారుల ఆదరణ పొందుతోంది. గత ఆర్థిక సంవత్సరం లో 2,82,352 పాలసీలతో, విశాఖపట్నం డివిజన్ చరిత్రలో కెల్లా రికార్డ్ స్థాయిలో ?403.56 కోట్ల మొదటి ప్రీమియం సేకరించి దక్షిణ మధ్య జోన్లో పాలసీల పరంగా నెంబర్ 1 స్థానాన్ని ఆక్రమించింది.మొదటి ప్రీమియం లో ద్వితీయ స్థానంలో ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి గాను ఇప్పటికి 66000 పాలసీలు, ?182 కోట్ల మొదటి ప్రీమియం సమీకరించి సౌత్ సెంట్రల్ జోన్లో మొదట స్థానాన నిలిచింది. వైజాగ్ డివిజన్ మెరుగైన సేవలు, త్వరితగతిన తీసుకోవడానికి మేం కంకణ బద్ధులమై ఉన్నామని పట్నాయక్ తెలిపారు.

ఎల్ఐసీ గోల్డెన్ జూబిలీ ఫౌండేషన్ ద్వారా మన డివిజన్ పరిధిలో, గజపతినగరం లో ఉన్న గ్లోబల్ ఎయిడ్ సంస్థ కు ఒక అంబులెన్స్ ని, వైజాగ్ లోనే ఉన్న నేత్ర విద్యాలయంనకు ఒక స్కూల్ బస్ వితరణ చేయడం జరిగింది. ఈ సంవత్సరం కూడా హెూమీ బాబా కేన్సర్ హాస్పిటల్ కు ఎలక్ట్రిక్ వాహనం ఇవ్వడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ఇలాగే అనేక కార్యక్రమాలతో, పట్టదారుల సేవకు ఎల్.ఐ.సీ విశాఖపట్నం డివిజన్ జాతి సేవలో పునరంకితమ వుతుందని ఎల్.ఐ.సీ వార్షికోత్సవ సందర్భంగా పట్నాయక్ తెలిపారు.

# కొత్త పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలి



అన్నవరం : కొత్త పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని అలాగే సెప్టెంబర్ 1 బ్లాక్ డేగా పాటించాలని ఏపీ సిపిఎస్ ఉద్యోగుల సంఘం వారి పిలుపు మేరకు శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం నందు గల సి.పి.ఎస్ ఉద్యోగులు మరియు దేవస్థానం ఉద్యోగుల సంఘం వారు ది 1 సెప్టెంబర్ 2020 కొండపై సర్కిల్ మండపం వద్ద పాత పెన్షన్ విధానం అమలు చేసి కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని నల్ల రిబ్బన్లు ధరించి కార్డులు ప్రదర్శిస్తూ కోవిడ్ నిబంధనలు పాటిస్తూ నిరసన తెలియజేశారు. ఈ కొత్త పెన్షన్ విధానం వల్ల చాలామంది ఉద్యోగులు అనేక రకాలుగా పదవీ విరమణ తర్వాత పెన్షన్ లేక చాలా కుటుంబాలు రోడ్డున పడ్డాయనీ, ఇకమీదట ఏ ఉద్యోగికి అలా జరగకుండా ఉండాలంటే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసి ఉద్యోగుల కుటుంబాలను కాపాడాలని పాదయాత్ర సమయంలో కత్తిపూడి రోడ్డు షో నందు ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారిని ప్రత్తిపాడు శాసన సభ్యులు శ్రీ పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ గారి సమక్షంలో కోరగా అధికారంలోకి వచ్చినా 7 రోజుల్లో లో సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేస్తానని ప్రత్తిపాడు నియోజకవర్గం శాసన సభ్యులు అయినటువంటి పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ వారి సమక్షంలో హామీ ఇచ్చారు.

కానీ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం గడిచినా కమిటీలతో కాలయాపన చేస్తున్నారే తప్ప సి పి ఎస్ రద్దు కు అడుగులు పడటం లేదని ఉద్యోగుల సంఘాలు వాపోతున్నాయి. కావున ఇప్పటికైనా గౌరవ ముఖ్యమంత్రి గారు పాత పెన్షన్ విధానం అమలు చేసి ఉద్యోగుల ను వారి కుటుంబాలను ను ఆదుకోవాల్సిందిగా ఈ కార్యక్రమం ద్వారా గౌరవ ముఖ్యమంత్రిని మరియు ప్రత్తిపాడు శాసనసభ్యులు అయిన శ్రీ పర్వత శ్రీ పూర్ణ చంద్ర ప్రసాద్‌ని అన్నవరం దేవస్థానం సిపియస్ ఉద్యోగుల సంఘం వారు డిమాండ్ చేస్తున్నారు.

ఈ కార్యక్రమంలో దేవస్థానం సిపిఎస్ బాధిత ఉద్యోగులు రాంజీ, ప్రసాద్ ప్రతాప్, పృథ్వి, రాజేష్, సంతోష్ , అనిల్ , రమేష్, శృతి,సరోజిని , నాగమణి, మొదలగు వారు, ఈ నిరసన కార్యక్రమం లో పాల్గొన్నారు మరియు వివిధ విభాగాల దేవస్థానం ఉద్యోగులు పాల్గొని వారి సంఘీభావం తెలియజేశారు.

# ఏపీ ఎన్జీవోలు ఆందోళన

భీమునిపట్నం : సిపియస్ రద్దు చేయాలని రాష్ట్ర జె ఎ సి ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం భోజన విరామ సమయంలో బీమిలి ఎపి ఎన్జీవో సమావేశ మందిరం లో భీమిలి తాలూకా యూనిట్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందుగా దివంగత రాష్ట్ర పతి ప్రణబ్ ముఖర్జీ, కెహెచ్ఎన్‌సీ లో పనిచేసి కోవిడ్ వ్యాధితో మృతి చెందిన ఎం నాయుడు, లకు రెండు నిముషాలు సంతాపం ప్రకటించారు. సిపియస్ ఒపియస్ ను పునరుద్ధించాలని సిపియస్ పై ఎన్ని కల హామీలను అమలు పరచాలి, కట్రాక్ట్ సిబ్బందిని రెగ్యులర్ చేయాలి, పెండింగ్ లో ఉన్న నాలుగు డి ఎ లను విడుదల చేయాలని , పి ఆర్ సీ ని వెంటనే అమలు చేయాలని తదితర డిమాండ్ లతో ఆందోళన నిర్వహించారు. ఈ కార్య క్రమం లో తాలూకా యూనిట్ ప్రెసిండెంట్ ఎన్.ఈశ్వరరావు, కార్యదర్శి వై నూకరాజు, కోశాదికారి కె కోటేశ్వర రావు, ఉపాధ్య క్షుడు గోవింద్, సిపిఎస్ సంఘ ప్రతినిధి రామకృష్ణ మాజీ ఎన్జీఓ అధ్యక్షుడు ముత్యాలరావు, అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, టీచర్లు, యూనియన్ సభ్యులు హాజరయ్యారు.



# సీపీఎస్ రద్దుకు గతంలో ఇచ్చిన హామీకి కట్టుబడాలి



అచ్యుతాపురం : సీపీఎస్ రద్దుకు గతంలో ఇచ్చిన హామీకి కట్టబడి చర్యలు చేపట్టాలని డీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి మధు డిమాండ్ చేశారు .పాత పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, సీపీఎస్ ను ప్రవేశ పెట్టిన సెప్టెంబరు 1 ను "చీకటి దినం " గా పరిగణిస్తూ మండల కేంద్రమైన అచ్యుతాపురం నాలుగు రోడ్ల కూడలిలో మంగళవారం డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) ఆద్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్ అనేది బిక్ష కాదని ఉద్యోగుల హక్కుని సుప్రీంకోర్టు చెప్పిందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో దోనీ నూకారాజు, మారిశెట్టి వెంకటప్పారావు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లైటింగ్ & సౌండ్స్ కార్మికులకు
# నిత్యావసర సరుకులు పంపిణీ



పరవాడ : జనసేన అదినేత పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా జనసేవ లో భాగంగా మంగళవారము సర్వ సిద్ధి సన్యాసి రాజు, మెడి శెట్టి విజయ్ ఆధ్వర్యంలో కరోనా మహమ్మారి వలన గత మార్చి ఉపాధి కోల్పోయిన లైటింగ్ & సౌండ్స్ కార్మికులు కు మంగళవారము అగనం పూడి బొర్రా మాంబ గుడి వద్ద నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అనంతరం ఇటువంటి వంటి కార్మికుల ను గుర్తించి వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా నాయకులు కోన తాతారావుహజరై అయన చేతులు మీదగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అప్పారావు, శివ ప్రసాద్, సతీష్, దుల్లా రామునాయుడు, త్రినాద్, కింతాడా ఈశ్వరరావు మరియు లైటింగ్ సౌండ్స్ యూనియన్ నాగేష్, మోహన్ మరియు జన సైనికులు దాసరి శ్రీను, రమణ,అప్పలరాజు, నాగు, జన సైనికులు, లైటింగ్ వర్కర్స్ పాల్గొన్నారు



**జీవీఎంసీ జోన్ 3, 28వవార్డులో సచివాలయం సిబ్బంది వృద్ధులు, వికలాంగుల పెన్షన్స్ వారి వారి ఇంటికి వెళ్లి అందించారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న సేవలను వార్డ్ వైస్సార్సీపీ ప్రెసిడెంట్ రంధి గోపికృష్ణ తెలియజేశారు. వార్డ్ సెక్రటరీలు జాన్‌బాబు, విమెన్ ప్రొటెక్షన్ సెక్రటరీ అమృత దీప్తి, సుడివరపు రాజు వాలంటీర్ కనక పాల్గొన్నారు.**

# సీపీఎస్ ను వెంటనే రద్దు చేయాలి



దేవరాపల్లి : సిపిఎస్ ను వెంటనే రద్దు చేయాలని యూ టి ఎఫ్ టీచర్స్ యూనియన్ అధ్వర్యం లో దేవరాపల్లి తహశీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ఒక రోజు సత్యాగ్రహం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మండల యూ టి ఎఫ్ అధ్యక్షులు ఎం. ప్రకాష్ బాబు మాట్లాడుతూ పి ఆర్ సి, డి ఏ ను అమలు చేయాలని, ప్రభుత్వ పాఠశాలను పరిరక్షించాలని, సిపియస్ రద్దుకు ప్రభుత్వ ఇచ్చిన హమి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి పాఠశాలకు పారిశుధ్య సిబ్బంది నియామకాలు చేపట్టాలని, పాఠశాలలు పున ప్రారంభ సమయానికి కరోనా నివారణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో యూటిఎఫ్ మండల గౌరవ అధ్యక్షులు ఆర్ వై దోర, జిల్లా కౌన్సిల్ మెంబర్ యం.శేఖర్‌రావు, కార్యదర్శి జి.శ్రీనివాస్, కె జగన్నాథం, సిపియస్ మండల కన్వీనర్ వి.నాగేశ్వరరావు, కె.కృష్ణ అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీపీఎస్ రద్దు చేయాలని యుటిఎఫ్ సత్యాగ్రహం

అచ్యుతాపురం : సీపీఎస్ రద్దు చేయాలని యుటిఎఫ్ డిమాండ్ చేసింది. మంగళవారం సిఐటియు టౌన్ షిప్ కార్యలయం ఆవరణలో యుటిఎఫ్ ఆద్వర్యంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఒక రోజు సత్యాగ్రహ నిరసన చేపట్టారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు వి శ్రీలక్ష్మి , జిల్లా మహిళా విభాగం కన్వీనర్ సుభాషిణిదేవి , అచ్యుతాపురం మండల శాఖ ప్రధాన కార్యదర్శి సబ్బారపు నూకరాజు, జాకీర్ అలీ, శ్రీనివాసురాజు, జి ఎస్ ప్రకాష్, సత్యనారయణ, రవికుమార్ , రామారావు, సూర్యలక్ష్మి, శాంతి ,.పైడికుమారి , మాధవి, పూర్ణిమ, అనిత, రోజారాణి , కె మాధవి, బాబ్జి, సురేష్, ప్లొరెన్స్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఆధ్వర్యంలో ప్రత్యేక దాడులు

- 10 లీటర్ల నాటు సారాయి స్వాధీనం
-5900 లీటర్ల పులసిన బెల్లపు ఊట ధ్వంసం
- ఇద్దరు వ్యక్తుల పై కేసు నమోదు - మొత్తం(4) కేసులు నమోదు...



పెద్దాపురం : పెద్దాపురం సర్కిల్ పరిధిలో స్పెషల్ ఎన్ ఫోర్స్ మెంట్ బ్యూరో అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డా.సుమిత్ గరుడ వారిఆదేశముల మేరకు పెద్దాపురం, రంగంపేట మండలాల పరిధిలో పెద్దాపురం కాకినాడ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ లు సంయుక్త దాడులు నిర్వహించగాఈ దాడుల్లో మర్రిపూడి గ్రామ పరిధిలో మూడు వివిధ ప్రదేశాల్లో సారాయి కాపునకు తయారుగా వుంచిన పులసిన బెల్లపు ఊట మొత్తం 5100 లీటర్లు కనుగొని నేరస్థలములందే ధ్వంసం చేసి (3)కేసులు నమోదు చేయడమైనది. కట్టమూరు గ్రామ పరిధిలో 10 లీటర్ల నాటు సారాయి 800 లీటర్ల బెల్లపు ఊట, కనుగొని సదరు కేసులో పారిపోయిన పెంకే లోవరాజు ఏ.బుజ్జి, గుడాల శంకర్రావుఅను ఇద్దరు వ్యక్తుల పై కేసు నమోదు చేయడమైనది నేరపుసొత్తులో 800 లీటర్ల బెల్లపు ఊటనుధ్వంసం చేసి సారాయి స్వాధీన పరచు కోవడమైనది. మొత్తం 4 కేసులు నమోదు చేయడమైనది. ఈ దాడుల్లో పెద్దాపురం ఎంఆర్‌కె. దాస్, వి.శివరామరాజు, ఎస్ఐలు, కె.తాతారెడ్డి, జె.విజయకుమార్ తదితర సిబ్బంది ఈ సంయుక్త దాడులలో పాల్గొన్నారని సిఐ రామ కృష్ణ దాస్ తెలిపారు.

## ఆరుద్ర సేవలు చిరస్మరణీయం



విశాఖపట్నం : పరిశోధక గ్రంథ రచనలు, సినీ గేయ రచనలతో ఎనలేని ఖ్యాతినార్జించిన ఆరుద్ర చిరస్మరణీయుడని ఘంటసాల క్రీడా సాంస్కృతిక సంఘం వ్యవస్థాపకులు చెన్నా తిరుమలరావు అన్నారు. కొసనా కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో ఆరుద్ర జయంతోత్సవం సోమవారం ఉదయం 104 ఏరియా లోని షిర్డీ సాయి ఆలయ ప్రాంగణంలో జరిగాయి. ఈ సందర్భంగా చెన్నా తిరుమలరావు మాట్లాడుతూ ఆంధ్ర సాహిత్య చరిత్ర పరిశోధక గ్రంథ రచనతో ఆరుద్ర రచయితగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారన్నారు.అన్నమయ్య సప్తగిరి కోలాట బృందం అధ్యక్షురాలు ఏ. లక్ష్మి రెడ్డి మాట్లాడుతూ ఆరుద్ర తన రచనలతో ఆంధ్ర సాహిత్యానికి అరుదైన గుర్తింపు తెచ్చారని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రముఖ రచయిత్రి చెక్కా రమా దేవిని అతిథులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బి. సత్యమాధవి, పి.సావిత్రి, లోకేష్, జీవన కిరణ్మయి, డప్పు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్న

## ప్రధాన న్యాయమూర్తి ఎం.బబిత



పెద్దాపురం : తూర్పుగోదావరి జిల్లా, ప్రధాన న్యాయమూర్తి ఎం.బబిత శ్రీ మరిడమ్మ అమ్మవారిని మంగళవారం ఉదయం 9గంటలకు దర్శించుకున్నారు. వారితో పాటు... హాజరైన జూనియర్ సివిల్ జడ్జి సిహెచ్.సునందమ్మ, జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జ్యోష్నదేవి కూడా అమ్మవారిని దర్శించుకోవడం జరిగినది.

## సిపిఎస్ రద్దు తథ్యం




విశాఖపట్నం : సిపిఎస్ రద్దు...ఓ.పి.ఎస్ పునరుద్ధరణ పై మంగళవారం భోజన విరామ సమయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యర్యం విశాఖ కలెక్టరేట్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో ప్రజా రవాణా శాఖ, వై.ఎస్.ఆర్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు ఎ.వి.వి.సత్యనారాయణ, జి.పి. రావు, జిల్లా నాయకులు ఎస్.వి.రావు తదితరులు పాల్గొన్నారు. కోవిద్ 19 నిబంధనలు ప్రకారం జరిగిన కార్యక్రమంలో జి.పి.రావు మాట్లాడుతూ గత ప్రభ్యత్వ హయాంలో ఆర్టీసీ ఉద్యోగులు ఎన్నో ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొనేవారని జగన్ మోహన్ రెడ్డి గారు పాదయాత్ర ఇచ్చిన మాట ప్రకారం ఆర్టీసీ లో పనిచేస్తున్న ఉద్యోగులను 01-01-2020 న ప్రభ్యత్వము లో విలీనం చేయుడం జరిగిందిని చెప్పారు. అలాగే సి.పి.ఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చారని, తప్పకుండా రద్దు చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎ.పి.జి.ఈ.ఎ జిల్లా అధ్యక్షులు పి.చంద్రర్ రావు, కార్యదర్శి రమణ పాటు రాష్ట్ర నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## మన్యంలో తీరని నెట్‌వర్క్ సిగ్నల్స్ అవస్థలు

అనంతగిరి : అనంతగిరి మండలంలో భీంపోలు గుమ్మకోట గరుగుబిల్లి వాలాసీ మొదలగు పంచాయతీలకు సెల్ టవర్ సిగ్నల్స్ లేక చాలా అవస్థలు పడుతున్నారు.వివరాల్లోకి వెళ్తే మన్యంలో అత్యవసర సమయంలో 108 ఫోన్ చేయాలన్నా మరియు ప్రజల భూమి యొక్క పాస్ పుస్తకాలు ఆన్లైన్ చేయాలన్న మరియు రేషన్ సరుకులు బయోమెట్రిక్ ద్వారాతీసుకోవాలన్నా అమ్మఒడి మొదలగు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు పొందాలన్నా.. స్థానిక వాలంటీర్లకు మరియు గ్రామ సచివాలయ ఉద్యోగస్తులు పంచాయితీరాజ్ మరియు విద్యాసంస్థలు మొదలగు వివిధ రంగాల వారికి తలనొప్పిగా మారి ఆన్లైన్ అవస్థలు పడాల్సిందే. పూర్వం నుండి కూడా ఆయా పంచాయతీలలో నెట్ వర్క్ సిగ్నల్స్ లేక నరకయాతన అనుభవిస్తున్నారు. ఏవైనా ప్రభుత్వ పథకాలు కానీ రెవెన్యూ సంబంధిత పనులు కాని చేయించుకోవాలన్నా కాశీపట్నం,బొడ్డవర రాకపోకలు చేస్తూ ఉంటారు వీటి కోసం ఏకంగా పనులు మాను కుని ప్రత్యేకంగా రోజులు కేటాయించి తిరుగుతూ ఉంటారు ఇప్పటికైన ఈ యొక్క సమస్య ప్రభుత్వ అధికారులు రాజకీయ నాయకులు పరిష్కరిస్తారని ఆయా పంచాయతీ ప్రజలు మరియు అన్ని రంగాల ఉద్యోగస్తులు కోరుతున్నారు.

## ఘనంగా వినాయకుడి నిమజ్జనోత్సవం



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం స్దానిక రైల్వే స్టేషన్ రోడ్డు నందు ఉన్న నల్ల వినాయకుడి గుడి నందు వినాయకుని నవ రాత్రులు ఘనంగా నిర్వహించారు. ఈ వినాయకుని నవరాత్రుల సందర్భంగా సోమవారం నాడు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భౌతిక దూరం పాటిస్తూ పరిమిత సంఖ్యలో వినాయకుడుని నిమజ్జనం చేశారు.ఈ నిమజ్జన కార్యక్రమంలో కమిటీ సభ్యులు అనకాపల్లి.ప్రసాద్, కొత్తపల్లి.సత్యనారాయణ, దారా.వెంకట రమణ, అనకాపల్లి బుజ్జి, చందు, మార్నీడి గణేష్, రంగా తదితరులు పాల్గొన్నారు.

### అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీను

## సీజ్ చేసిన ఎస్సై సురేష్ కుమార్




కోటఉరట్ల : మండలంలో లింగాపురం గ్రామ పంచాయతీ సమీపంలో అక్రమంగా నిల్వ చేసి ఉన్న ఇసుకను లారీ ద్వారా తరలిస్తుండగా ఇసుక మొబైల్ టీమ్ కి తెలియడంతో వెంటనే ఇసుక లారీను అదుపులోకి తీసుకుని ఎస్సై సురేష్ కుమార్ కి తెలియజేసారు.ఎస్సై సురేష్ కుమార్ ఇసుక తరలిస్తున్న లారీను సీజ్ చేసి డ్రైవర్ పై కేసు నమోదు చేశారు.

## అప్పన అలయ నూతన ఈఓ గా వి.త్రినాథ్‌రావు



సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయానికి నూతన ఈఓ గా అన్నవరం దేవస్థానం ఈ ఓ గా పనిచేస్తున్న వీ త్రినాథ్ రావు ని నియమిస్తూ ఎండోమెంట్స్ కమీషనర్ ఉత్తర్వులు విడుదల చేశారు ప్రస్తుతం పనిచేస్తున్న ఈ ఓ భ్రమరాంబని రాజ మహేంద్ర వరం ఎండోమెంట్స్ రీజనల్ జాయింట్ కమిషనర్ గా పంపిస్తూ కొత్త ఈ ఓ త్రినాధ్ రావు కి సింహాచలం దేవస్థానం జాయింట్ కమిషనర్ మరియు దేవస్థానం ఇఓ గా నియమించారు కొత్త ఈ ఓ గా బాధ్యతలు బుధవారం చేపట్టనున్నారు.

## దయచేసి మంచినీరు సరఫరా చేయండి

### అనంతగిరి మాజీ ఎమ్పీటీసి సభ్యులు దీసరి గంగరాజు



అనంతగిరి : అనంతగిరి మండల కేంద్రంలో బొడ్డచెటుకోలనీలో వారం రోజులుగా మంచినీరు సరఫరా లేక పోవడంతో గిరిజన సంఘం ఆధ్వర్యంలోబొడ్డచెటుకొలనీ అరకు మెయిన్ రోడ్డులో రాస్తారోకో చేయడం జరిగింది. ఈసందర్భంగా రాస్తారోకోను ఉద్దేశించి అనంతగిరి మాజీ ఎమ్పీటీసీ సభ్యులు దీసరి. గంగరాజు మాట్లాడుతూ 2014-15 సంవత్సరంలో వరల్డ్ బెంక్ నిధుల నుంచి 2.50 కోట్ల రూపాయలతో అనంతగిరి మండల కేంద్రంలో ప్రొజేక్టు చేపట్టి ఈ రోజు అనంతగిరి మండల కేంద్రంలో వర్షాకాలంలో కూడా మంచి నీరు అందిన పరిస్థితి లేదు. ఈ విషయంపై అధికారులకు జెఇ, డిఇలకు ఫిర్యాదు చేసినా ఇదిగో అదిగో నీరు సరఫరా చేస్తామని హామీలు ఇస్తున్నారు.

కానీ ప్రజలకు మంచినీరు సరఫరా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా డి.ఇ నీటి సరఫరా చేసి పరిష్కారం చేయాలని కోరడం జరుగుతోంది.

లేనిపక్షంలో ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని డిమాండ్ చేయడం పత్రికముఖంగా డిమాండ్ చేయడం జరుగుతుంది.

### ఘనంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు

## కల్వకుంట్ల చంద్రశేఖర గుప్త జయంతి వేడుకలు



అన్నవరం : తూ.గో.జిల్లా శంఖవరం మండలం అన్నవరం గ్రామంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు కల్వకుంట్ల. చంద్రశేఖర గుప్త జయంతి వేడుకలు స్దానిక వాసవి క్లబ్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి ఉత్సవాలను స్దానిక శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారి ఆలయం నందు నిర్వహించారు.ఈ సందర్భంగా భిక్షాటకులకు,పాద చారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు బోనగిరి.శ్రీనివాసు, ట్రెజరర్ ఉద్ధగి చాలమరాజు, రీజినల్ చైర్మన్ దాసరి. రాంకుమార్ మరియు క్లబ్ సభ్యులు బొలిశెట్టి రమేష్, జొన్నాడ.రాజేష్,సుతాపల్లి. అర్జున్, కడిమిశెట్టి.సతీష్ కుమార్, బొలిశెట్టి వీరబాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### పందులు చంపే క్రమంలో

## మనుషులపై దాడిని ఆపాలంటూ కన్నీరు పెట్టిన మహిళ

### పందుల్ని చంపండి మనుషుల్ని చంపొద్దు అంటూ సబ్ కలెక్టర్ ముందు కన్నీరు తో మొకరిల్లిన మహిళ



నర్సీపట్నం : పందుల్ని చంపే క్రమంలో మనుషులు పై దాడులు, మహిళలపై దాడులు ఆపాలంటూ నర్సీపట్నం లోని ధనిమిరెడ్డి వీధికి చెందిన ఒక మహిళ మంగళవారం సాయంత్రం మున్సిపల్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ వద్ద మోకరిల్లింది. సబ్ కలెక్టర్ వెంటనే స్పందిస్తూ నేను చూస్తాను, నేను చేస్తాను అంటూ ఆమెకు భరోసా ఇచ్చారు. బాధితురాలి కథనం ప్రకారం నర్సీపట్నం మున్సిపాలిటీలో పందుల పెంపకాన్ని ఆపాలని, ఊరికి దూరంగా ఉంచాలని మున్సిపాలిటీ పరిధిలో పట్టణంలో ఎక్కడ కనిపించినా తప్పనిసరిగా చర్యలుంటాయని హెచ్చరికలు చేశారు. ప్రచారం కూడా చేయించారు. ఈ క్రమంలో శానిటేషన్ సిబ్బంది ధనిమి రెడ్డి వీదిలో ఒక మహిళ పై, తన కుటుంబం పై దాడి చేశారంటూ కన్నీటి పర్యంతం అయ్యింది. మున్సిపల్ కార్యాలయం ముందుకు వచ్చి హల్ చల్ చేసింది. అప్పటికే అక్కడ రివ్యూ కార్యక్రమంలో ఉన్న సబ్ కలెక్టర్ ముందు మోకరిల్లింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ విలేకరులతో మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు ఇటువంటి చర్యలు తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ ప్రక్రియ ఇకపై ఇంకా కొనసాగుతూనే ఉంటుందని స్పష్టం చేశారు. నర్సీపట్నం లో పందులు నిర్మూలన ప్రధాన ధ్యేయంగా పెట్టుకున్నామన్నారు.

## కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం రద్దు చేయాలి



నిరసన తెలియజేస్తున్న దృశ్యం

గొలుగొండ : గొలుగొండ మండలం ఏఎల్‌పురం ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు మంగళవారం కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను రద్దు చేయాలని నిరసన తెలిపారు. సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని వారు విజ్ఞప్తి చేశారు ఒకటే పెన్షన్ ఒకటే సర్వీస్ ఉండాలన్నారు.

కంట్రిబ్యూటరీ పెన్షన్‌తో బతుకు అంతా టెన్షన్ మయంగా ఉంటుందన్నారు. జిఒ నెంబర్ 28ని రద్దు చేయాలన్నారు. పెన్షన్ బిక్ష కాదని ఉద్యోగుల హక్కు అని ఉపాధ్యాయులు స్పష్టం చేశారు.

ప్రభుత్వం ఇప్పటికైనా దిగివచ్చి తమ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

# కరోనా వారియర్‌గా అంతర్జాతీయ గుర్తింపు పొందిన జిల్లా ఎస్పీ

## అంతర్జాతీయ అవార్డును ప్రధానం చేసిన విశ్వగురు వరల్డ్ రికార్డ్సు ప్రైవేటు లిమిటెడ్ సంస్థ



విజయనగరం : విజయనగరం జిల్లా ఎస్పీగా బాధ్యతలు నిర్వహిస్తున్న బి.రాజకుమారి, ఐపిఎస్‌కు కోవిడ్ 19 సమయంలో ప్రజలకు విస్తృతమైన సేవలను అందించినందుకు గాను హైదరాబాద్‌కు చెందిన విశ్వగురు వరల్డ్ రికార్డ్సు ప్రైవేటు లిమిటెడ్ సంస్థ జిల్లా ఎస్పీని కరోనా వారియర్‌గా గుర్తించి, అంతర్జాతీయ అవార్డును మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రధానం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్‌లో విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ అన్ని రాష్ట్రాల్లో సర్వే నిర్వహిస్తూ, కోవిడ్ 19 సమయంలో ప్రజలకు నిస్వార్ధంగా, సేవలందించిన అధికారులను గుర్తించి, వారికి అంతర్జాతీయ పురస్కారాలను అందించే పనికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా విజయ నగరం జిల్లా ఎస్పీగా బాధ్యతలు నిర్వహిస్తున్న బి.రాజకుమారి కోవిడ్ 19 విధులను సమర్ధవంతంగా ఒకవైపు నిర్వహిస్తూ, మరోవైపు ప్రజలను చైతన్యం చేయడం, సేవా కార్యక్రమాలు నిర్వహించడం, వైద్యం అందించడం, స్వచ్ఛంద సంస్థలు, ప్రజల సహకారంతో వలస కార్మికులకు భోజనాలను సమకూర్చి, నిరంతరం ప్రజాసేవలో భాగస్వామ్యులు అయ్యారు. కరోనా నియంత్రణకు అహర్నిశలు శ్రమించి, వారిని అప్రమత్తం చేయడం, జాగ్రత్తలు తీసుకొనే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టి, సుమారు మూడు మాసాలు జిల్లాలో ఒక్క కరోనా కేసు నమోదు కాకుండా అన్ని శాఖల వారిని సమన్వయం చేశారు. జిల్లాలోకి ఇతర ప్రాంతాల వారు ప్రవేశించకుండా జిల్లా సరిహద్దుల్లో చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి, అనధికారంగా ఒక్క వాహనాన్ని కూడా జిల్లాలోకి అనుమతించకుండా చర్యలు చేపట్టారు. ఎప్పటికప్పుడు పోలీసు అధికారులకు సూచనలు చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ, పోలీసు సిబ్బందికి దిశా నిర్దేశం చేసారు. కోవిడ్ 19 సమయంలో సమర్ధవంతంగా బాధ్యతలు నిర్వహించి, కరోనాను కట్టడి చేసినందుకుగాను విజయనగరం జిల్లా ఎస్పీగా బాధ్యతలు నిర్వహిస్తున్న బి.రాజకుమారిని కరోనా వారియర్‌గా విశ్వగురు వరల్డ్ రికార్డ్సు ప్రైవేటు లిమిటెడ్ సంస్థ గుర్తించి, అంతర్జాతీయ అవార్డుకు ఎంపిక చేసినట్లుగా సంస్థ మేనేజింగు డైరెక్టరు సత్య వోలు రాంబాబు ఆగష్టు 28న ప్రకటించారు. ఇందులో భాగంగా సంస్థ ప్రతినిధులు, సమన్వయకర్త, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధుల బృందం జిల్లా ఎస్పీ బి.రాజకుమారిని మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో కలిసి, సంస్థ తరు పున అంతర్జా తీయ పురస్కారాన్ని ప్రధానం చేసి, సాలువలు, పండ్లు, పుష్పగుచ్ఛంలతో జిల్లా ఎస్పీని సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వగురు వరల్డ్ రికార్డ్సు ప్రైవేటు లిమిటెడ్ ప్రతినిధులు కంది గౌరీ శంకర్, డా॥ కేశల అప్పారావు, డా॥ సత్తి అచ్చిరెడ్డి, డా॥ భేరి రాధికా రాణి, ఆర్. శంకర్ రెడ్డి, టి. దీప్తి, కంది అఖిల, వైభవ్, ఎఆర్ డిఎస్పీఎల్. శేషాద్రి, ఎస్పీ డిఎస్పీ వి. వెంకటప్పారావు, ఎస్బీ సిఐ ఎన్. శ్రీనివాస రావు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వర్షంలోనూ జీజీహెచ్ శానిటేషన్ వర్కర్స్ ఆందోళన




కాకినాడ : కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి శానిటేషన్ వర్కర్స్ ఆగస్టు 10 న ప్రారంభించిన ఆందోళన 18 వ రోజు వర్షంలోనూ కొనసాగించారు.ఈ సందర్భంగా యూనియన్ సభ్యురాలు దేవి మాట్లాడుతూ రూ.8 వేలు చాలీ చలని జీతాలతో దుర్భర జీవనం సాగిస్తున్న తమకు సీఎం జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన జీఓ ప్రకారం అయినా జీతాలు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. కరోనా సమయంలో సేవలు చేస్తుండడం వల్ల పిల్లలను కూడా పూర్తిగా చూసుకోలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా మంది కార్మికులు అద్దె ఇండ్లలో ఉంటున్నారని ఒక ప్రక్క జీతం సరిపోక, మరొక ప్రక్క కరోనా వల్ల చాలా విధాలుగా ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. తాము సమ్మె చేస్తే చాలా మంది పేదవారు ఇబ్బంది పడతారని ఆలోచిస్తున్నామన్నారు. అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు.ఈ కార్య క్రమంలో సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు, యూనియన్ అధ్యక్షుడు సిహెచ్. విజయ్ కుమార్ తో పాటు శేషు, రమేష్, వివిఎన్ కుమార్, నాగేశ్వరరావు, ఖాన్, శాంతకుమారి, చంద్రకళ, జ్యోతి, భాగ్యవతి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు

# సీపీఎస్ రద్దు కోరుతూ ఏపీజేఏసి నిరసన




కాకినాడ : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు సీపీఎస్ (కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్)రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీజేఏసీ పిలుపులో భాగంగా జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో మంగళ వారం కాకినాడ కలెక్టరేట్ ఎదుట భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శన జరిగింది.జేఏసీ జిల్లా కన్వీనర్ డి.వి.రాఘవులు మాట్లాడుతూ తాను అధికారంలోకి రాగానే సీపీఎస్ విధానం రద్దు చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చి 15 నెలలు దాటినా ఇంకా రద్దుపై ఎటువంటి ప్రకటన చేయలేదన్నారు.కేంద్రంలో, రాష్ట్రంలో ఉద్యోగులు పదవీవిరమణ చేశాక పింఛన్లు, ఎటువంటి ఆర్థిక భరోసా లేకపోవడంతో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు.ప్రభుత్వాల దుర్మార్గపు విధానాలపై 15 సంవత్సరాల పోరాటాలు అనంతరం సీపీఎస్ రద్దుచేస్తామని ముఖ్యమంత్రి హామి ఇచ్చారని,హామీ నెరవేర్చే వరకు పోరాటం కొనసాగిస్తామని అన్నారు.

పాత పింఛన్ విధానం అమలు చేసి సుమారు 3లక్షల మంది ఉద్యోగులకు ప్రయోజనం చేకూర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇళ్ళ వెంకటేశ్వరరావు, పలు ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# సిపిఎస్ రద్దు కోరుతూ సత్యాగ్రహ దీక్ష




కాకినాడ రూరల్ : సిపిఎస్ రద్దు కోరుతూ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, కాకినాడ రూరల్ ఆధ్వర్యంలో సర్పవరం జంక్షన్ దగ్గరలో గల విశాఖ డైరీ బస్ స్టాప్ ప్రక్కన సత్యాగ్రహ దీక్షలు ప్రారంభమైనాయి.సత్యాగ్రహ దీక్షలను యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్. గోవిందరాజులు ప్రారంభించారు. తొలుత మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ మృతికి సంతాపం ప్రకటించి, మౌనం వహించి, శ్రద్ధాంజలి ఘటించారు.దీక్షలను ప్రారంభించిన జిల్లా కార్యదర్శి గోవిందరాజులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన ఎన్నికల హామీ మేరకు సి.పి.ఎస్. రద్దు చేయాలని డిమాండు చేశారు. కుటుంబ సంక్షేమపథకం దర్శకుడు పి. గిరిధరగోపాలరావు మాట్లాడుతూ సిపిఎస్ విధానం వల్ల ఉద్యోగులకు భద్రత లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.అధ్యక్షులు వి. వెంకటరమణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2004 జనవరి1 నుండి సిపిఎస్ విధానాన్ని అమల్లోకి తీసుకొస్తే,ఆనాటి ముఖ్యమంత్రి దివంగత వై. ఎస్. రాజశేఖరరెడ్డి 2004 సెప్టెంబర్ 1న నుండి ఆంధ్రప్రదేశ్ లో అమల్లోకి తీసుకొచ్చారని,తదుపరి ఆయన తనయుడు ప్రస్తుత ముఖ్యమంత్రి వై. ఎస్.జగన్‌మోహనరెడ్డి సీపీఎస్ విధానాన్ని అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో రద్దు చేస్తానని హామీ ఇచ్చారని కానీ ఇప్పటి వరకు రద్దు చేయలేదని, పైగా కమిటీల పేరుతో కాలక్షేపం చేస్తున్నారని,ఇది తగదన్నారు.ప్రధాన కార్యదర్శి అవాల హరి మాట్లాడుతూ సుమారు రెండు లక్షల మంది సీపీఎస్ ఉద్యోగులలో సగం పైగా ఉపాధ్యాయులు ఉన్నారని,ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఎన్నో ఉద్యమాలు చేయగా అది ఎన్నికల్లో ప్రధాన డిమాండ్ గా ముందు కొచ్చిందని,కానీ ఇప్పటి వరకు సి. పి. ఎస్ ను రద్దు చేయకపోవడం శోచనీయమన్నారు. "మాట తప్పం మడమ తిప్పం "అన్న ముఖ్యమంత్రి ఈ విషయంలో ఎందుకు భిన్నంగా ప్రవర్తిస్తున్నారో అర్థం కావట్లేదని అన్నారు.

సిపిఎస్ ఉద్యోగులు చాలా మంది చనిపోవడం జరిగింది అని వారి కుటుంబాలు పెన్షన్ లేక,వారి జీవితాలకు భరోసా లేక తీవ్రమైన ఒత్తిడికి లోనవుతున్నారని తెలియజేశారు.ఇప్పటికయినా సిపిఎస్ ను రద్దు చేసి, రెండు లక్షల మంది కుటుంబాలలో వెలుగు నింపాలని కోరుతున్నామన్నారు.

ఈ సత్యాగ్రహ దీక్షలో కుటుంబ సంక్షేమ పథకం దర్శకుడు పి.గిరిధర గోపాలరావు, కాకినాడ రూరల్ మండల అధ్యక్షుడు వి.వెంకటరమణ,ప్రధాన కార్యదర్శి అవాల హరి, కోశాధికారి జగన్నాధరావు, జె.వెంకటరమణ, కనక దుర్గాదేవి పాల్గొన్నారు. కార్యక్రమానికి సిఐటియు నాయకులు మేడిశెట్టి వెంకటరమణ పాల్గొని మద్దతు తెలిపారు.

# టిబెట్ బౌద్ధ సంస్కృతిపై చైనా ఊచకోత..



హైదరాబాద్: టిబెట్‌లో బౌద్ధ మతం ప్రధానమైంది. అక్కడ సంస్కృతి కూడా బౌద్ధతత్వమే. ఇక విస్తరణవాద భావాలు ఉన్న చైనా మరోసారి హిమాలయ దేశమైన టిబెట్‌ను సంపూర్ణంగా మార్చివేయాలని భావిస్తున్నది. ఇటీవల టిబెట్ వేర్పాటువాద నేత హెచ్చరించినట్లుగానే.. చైనా తన పావులను కదుపుతున్నట్లు తెలుస్తోంది. పొరుగు దేశమైన టిబెట్‌లో స్థిరమైన పాగా వేసేందుకు చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ ప్రణాళికలు కూడా వేశారు. రెండు రోజుల క్రితం జరిగిన కమ్యూనిస్టు పార్టీ సమావేశంలో.. టిబెట్‌ను స్వాధీనం చేసుకునే అంశాలపై జిన్‌పింగ్ మాట్లాడినట్లు తెలుస్తోంది. టిబెట్‌లో ఉన్న బౌద్ధమతస్తులను.. చైనీకరించాలన్న ఉద్దేశాన్ని ఆయన వినిపించారు. ఆ దేశంలో తమ స్థానాన్ని సుస్థిరం చేసుకునే విధంగా పటిష్టమైన విధానాలను అవలంబించాలని జిన్‌ఫింగ్ తన సమావేశంలో ఆదేశించినట్లు తెలుస్తోంది. టిబెట్ అటానమస్ రీజియన్(టీఏఆర్) సరిహద్దుల్ని మరింత బలోపేతం చేయాలని, ఫ్రంట్‌లైన్ సెక్యూర్టీని పెంచాలని జిన్‌పింగ్ సూచించారు. ఇండియా, భూటాన్‌తో సరిహద్దు కలిగిన టిబెట్‌ను 1950లో చైనా తన ఆధీనంలోకి తీసుకున్నది. ఆ సంఘటనను శాంతియుత విముక్తిగా చైనా అభివర్ణిస్తున్నది. మరో వైపు చైనా దాష్టీకాలను నిరసిస్తూ.. టిబెట్ మతగురువు దలైలామా 1959లో భారత్‌కు ఆశ్రయం కోసం వచ్చారు. అయితే చైనా తమ సంస్కృతిపై ఊచకోతకు పాల్పడుతున్నట్లు ఆయన ఆరోపిస్తున్నారు. చైనా పట్ల టిబెటన్లలో సానుకూల ప్రేమ భావనలు మొలిచే విధంగా చర్యలు చేపట్టాలని మరోవైపు జిన్‌పింగ్ ఆదేశించారు. ప్రజల జీవితాలను మెరుగుపరచాలన్నారు. మంచి వాతావరణం నెలకొనే విధంగా చూడాలన్నారు. టిబెట్‌లో స్థిరత్వం కోసం వేర్పాటువాదానికి వ్యతిరేకంగా బలమైన కోటను తయారు చేయాలని పిలుపునిచ్చారు. ఓ కొత్త ఆధునిక సామ్యవాద టిబెట్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించాలన్నారు. టిబెట్ బౌద్ధులు.. సామ్యవాద సంఘానికి అలవాటుపడే విధంగా వారిని ప్రోత్సహించాలన్నారు.

టిబెట్ బౌద్ధమతాన్ని కూడా చైనీకరించాలన్న సందేశాన్ని జిన్‌పింగ్ వినిపించారు. టిబెట్‌లో ఉన్న మతపరమైన విశ్వాసాలు, సిద్ధాంతాలను మార్చాలని చైనా చూస్తున్నది. కమ్యూనిస్టు పార్టీ సూత్రాలు, లక్ష్యాలకు తగినట్లుగా టిబెట్ బౌద్ధులను తీర్చిదిద్దాలని చైనా అధ్యక్షుడు ఆదేశించారు.గతంలో కూడా ఇతర మతస్తులను చైనా తమ వైపు మళ్లించే ప్రయత్నం చేసింది. ఇటీవల గాల్వన్ దాడితో తమ విస్తరణవాద కాంక్షను చాటిన చైనా.. ఇప్పుడు టిబెట్‌లో మతవిశ్వాసాలను టార్గెట్ చేస్తున్న తీరు తీవ్ర ఆందోళనకరమే.

# అనాథ ప్రేత సంస్కరణ నిమిత్తం 25వేలు విరాళం : పద్దరాజు

కాకినాడ : రోటరీ బరియల్ గ్రౌండ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనాధ ప్రేత సంస్కరణ నిమిత్తం రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో 25వేల రూపాయల చెక్కును లయస్థానం కమిటీ చైర్మన్ పాలడుగు సుబ్రహ్మణ్యంకు క్లబ్ అధ్యక్షులు చోడిశెట్టి పద్దరాజు కార్యదర్శి నాని కోశాధికారి సత్తి రవిరెడ్డిలు సంయుక్తంగా అందజేసారు. ఈ సందర్భంగా పద్దరాజు మాట్లాడుతూ కరోనా వంటి క్లిష్టసమయంలో అనాధ ప్రేత సంస్కరణ పెద్ద ఇబ్బందిగా పరిణమించిందని కోవిడ్ తాలూకు డెడ్‌బాడీలు అధికంగా రావడంతోపాటు సాధరణంగా వచ్చే శవ సంస్కరణలు కూడా నిత్యము పెరగడం జరిగిందని ఆయన అన్నారు. ఒక ప్రేత సంస్కరణ నిర్వహించాలంటే 2,500 రూ॥ దాకా వ్యయం అవుతుందని రోటరీ బరియల్ గ్రౌండ్ లయస్థానం కమిటీ వివరించగా అందునిమిత్తం సభ్యుల సహకారంతో ఈ మొత్తాన్ని సేకరించడం జరిగిందని ఆయన గుర్తుచేశారు.

# చైత్యన రథ సారథి నందమూరి హరికృష్ణ జయంతి (సెప్టెంబర్ 2)



నందమూరి హరికృష్ణ ప్రముఖ తెలుగు సినిమా నటుడు, రాజకీయ నాయకుడు. తెలుగుదేశం పార్టీ తరపున శాసనసభకు, రాజ్యసభ కు ప్రాతినిధ్యం వహించాడు. రామారావు తెలుగు దేశం పార్టీ ఏర్పాటులో భాగంగా రాష్ట్రమంతటా విస్తృతంగా పర్యటించే సమయంలో హరికృష్ణ తండ్రి ప్రయాణించిన చైతన్య రథం వాహన సారథ్య బాధ్యతలు వహించాడు. ఇతని కుమారులు కళ్యాణ్ రామ్, జూనియర్ ఎన్.టి.ఆర్ఇద్దరూ తెలుగు నటులే. కుమార్తె సుహాసిని. హరికృష్ణ, సెప్టెంబరు 2, 1956 న ఎన్. టి. ఆర్, బసవతారకం దంపతులకు మూడో సంతానంగా జన్మించాడు.

1980లో కర్ణాటకలోని ఉడుపి జిల్లాకు చెందిన శాలినిని వివాహం చేసుకున్నాడు. ఆమె తండ్రి వ్యాపారవేత్త. వ్యాపారంలో భాగంగా వారి కుటుంబం 1960వ దశకంలో హైదరాబాదులో స్థిరపడ్డారు. హరికృష్ణ రాష్ట్ర మంత్రిగా, శాసనసభ్యుడిగా, రాజ్య సభ సభ్యుడిగా పనిచేశాడు. 1995 లో తెలుగుదేశం పార్టీలో సంక్షోభం ఏర్పడి అధికార మార్పిడి జరిగినప్పుడు తండ్రికి వ్యతిరేకంగా చంద్రబాబును సమర్థించి క్రియాశీలక పాత్ర పోషించాడు. 1995లో చంద్రబాబు నాయకత్వంలో ఏర్పడ్డ ప్రభుత్వంలో హరికృష్ణకు రవాణాశాఖ కేటాయించారు. కానీ ఆరు నెలల్లో ఆయన ఎక్కడా శాసనసభకు పోటీచేయలేక పోవడంతో ఆ పదవి వదులుకోవాల్సి వచ్చింది. 1996లో ఎన్. టి. ఆర్ మరణంతో హిందూపురం అసెంబ్లీ స్థానం ఖాళీ అయింది. ఆ స్థానంలో హరికృష్ణ పోటీ చేసి గెలిచాడు. కానీ మంత్రి పదవి చేపట్టలేదు. 1999లో చంద్రబాబుతో విబేధించి అన్న తెలుగుదేశం పేరుతో మరో పార్టీ స్థాపించాడు. కానీ కొద్ది రోజులకు మళ్ళీ తెలుగుదేశంలో చేరాడు. 2008లో మళ్ళీ క్రియాశీల రాజకీయాల్లోకి వచ్చాడు. అదే సంవత్సరం ఆయనను తెలుగుదేశం పార్టీ రాజ్యసభ సభ్యుడిగా సిఫారసు చేసింది. అప్పటి నుంచి మరణించే వరకు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడిగా ఉన్నాడు. ఆగస్టు 22, 2013 లో రాష్ట్ర విభజన నిర్ణయానికి నిరసనగా హరికృష్ణ తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశాడు. 2014 ఎన్నికల్లో పోటీ చేయలేదు. తొలినాళ్ళలో సినిమాల్లో నటించిన హరికృష్ణ తండ్రి రాజకీయ ప్రవేశం తర్వాత తండ్రి వెంటే ఉండి క్రియాశీలక రాజకీయాల్లో చురుగ్గా పాల్గొన్నాడు. సుమారు 25 ఏళ్ళ సుదీర్ఘ విరామం తర్వాత శ్రీరాములయ్య సినిమాతో మరలా నటనా వృత్తికి చేరువయ్యాడు.

తర్వాత సీతారామరాజు, సీతయ్య, టైగర్ హరిశ్చంద్రప్రసాద్ లాంటి సందేశాత్మక సినిమాల్లో నటించాడు. ఆయన నటించిన లాహిరి లాహిరి లాహిరిలో చిత్రం ప్రేక్షకాదరణ పొందింది.

# ధోనీ క్రికెట్‌లో యోగి.. అందులో ఆరితేరాడు

## అతడి వద్దకు పరుగెత్తికెళ్లి అభిమానినని చెప్పా: జవగళ్ శ్రీనాథ్

ఇంటర్నెట్‌డెస్క్: టీమ్‌ఇండియా మాజీ సారథి మహేంద్రసింగ్ ధోనీ క్రికెట్‌లో ఒక యోగి అని, అతడు ఆటను అర్థం చేసుకునే తీరు అలాంటిదని మాజీ పేసర్ జవగళ్ శ్రీనాథ్ అభివర్ణించాడు. ఇటీవల స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌తో 'డీఆర్ఎస్ విత్ ఆశ్' అనే కార్యక్రమంలో మాట్లాడిన మాజీ పేసర్.. తన క్రికెట్ కెరీర్‌తో పాటు అనేక విషయాలపై ముచ్చటించాడు. తొలుత కరోనాపై స్పందించిన శ్రీనాథ్ లాక్‌డౌన్ బాగా విజయవంతం అయ్యిందని చెప్పాడు. తమ రాష్ట్రంలో ప్రజలంతా స్వచ్ఛందంగా పాటించారని, పోలీసులు బలవంతంగా నిర్బంధించాల్సిన అవసరం రాలేదన్నాడు. అనంతరం అతనాడే రోజుల్లో టీమ్‌ఇండియా పేస్ బౌలింగ్‌పై అశ్విన్ ప్రశ్నించాడు. అప్పుడు తానెంతో భారం మోయాల్సి వచ్చిందని, అప్పట్లో ఇద్దరు స్పిన్నర్లు, ఇద్దరు పేసర్లతో నెట్టుకురావడం చాలా కష్టమైందని వివరించాడు. విదేశాల్లో రాణించాలంటే నలుగురు పేసర్లు కచ్చితంగా ఉండాలని, తాను ఆడే రోజుల్లో అలాంటి అవకాశం లేకపోయిందని, దాంతో చాలా శ్రమపడ్డానని పేస్ దిగ్గజం వెల్లడించాడు. అనంతరం మ్యాచ్ రిఫరీగా ధోనీతో ఎలాంటి అనుభవం ఉందని అశ్విన్ అడగ్గా.. క్రికెట్‌లో అతడో యోగి అని వ్యాఖ్యానించాడు. మాజీ సారథితో ఎప్పుడూ ఎలాంటి ఫిర్యాదులు లేవని గుర్తుచేసుకున్నాడు. 'మహీ ఆటను అర్థం చేసుకున్న తీరు. ఫలితాల పట్ల అతడి నిర్లిప్తత, ప్రతీ విజయంలో మాట్లాడే పద్ధతి, గెలిచిన కప్పులను ఇతరులకు ఇచ్చి పక్కకు తప్పుకునే తత్వం, పరిస్థితులు ఎంత కఠినంగా ఉన్నా ఏమీ జరగనట్లు ప్రశాంతంగా ఉండే స్వభావం లాంటి వన్నీ అతడికే చెల్లాయి. అంత విజయవంతమైన సారథి అయ్యాడంటే కచ్చితంగా యోగే అయ్యుంటాడు' అని శ్రీనాథ్ అన్నాడు. అనంతరం ధోనీని తొలిసారి కలిసిన క్షణాలను అతడు గుర్తు చేసుకున్నాడు. తాను క్రికెట్‌కు వీడ్కోలు పలికాక 2003లో కెన్యాలో జరిగిన ముక్కోణపు సిరీస్‌లో తొలిసారి కలిశానన్నాడు. ఆ సిరీస్‌లో మహీ ఒంటి చేత్తో భారత్ ఏ జట్టును గెలిపించాడని చెప్పాడు.

# రాష్ట్రానికే తలమానికంగా విమ్స్ ఆసుపత్రి





**మొదటి పేజీ తరువాయి**

కాలంలో అలక్ష్యం చేయబడిందని, ప్రైవేటు పరం చేసేందుకు కూడా ఆలోచన చేశారన్నారు. జగన్ ముఖ్యమంత్రి గా ప్రమాణం చేసిన తరువాత విశాఖపట్నాన్ని అభివృద్ధి చేసే క్రమంలో విమ్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టారని చెప్పారు. ఇటీవలి కాలంలో కరోనా మహమ్మారిని ఎదుర్కొనేందుకు విమ్స్ సేవలు తీసుకున్నారంటే, ఆసుపత్రిని అభివృద్ధి చేసినందునే సాధ్యపడిందని పేర్కొన్నారు. విమ్స్ కు అనుబంధంగా మెడికల్ కాలేజి, ఇతర అనుబంధ సంస్థలు ఏర్పాటు చేయబడతాయన్నారు. దేశంలోనే గొప్ప వైద్య సంస్థను రూపొందించడమే ముఖ్యమంత్రి ఆశయమని చెప్పారు. ముఖ్యమంత్రి ఆదేశాలననుసరించి విమ్స్ ఆసుపత్రిని పరిశీలించామన్నారు. 305 పడకలు గల వార్డులు తనిఖీ చేశామని. రోగులతో మాట్లాడామని చెప్పారు.



వైద్యం సంతృప్తి కరంగా వుందని, మంచి ఆహారం అందిస్తున్నారని, మెరుగైన చికిత్స చేస్తున్నట్లు తెలిపారన్నారు. అధునాతన వైద్య పరికరాలు బాగున్నాయని, డాక్టర్లు, సిబ్బంది సేవలు ఆకట్టుకున్నాయన్నారు. అయితే ఆసుపత్రిలో వైద్యలు, నర్సులు, సిబ్బంది కొరత వుందన్నారు. వార్డుకు 16 పడకలు కలిగిన 12 ఐ.సి. యు. వార్డులు, 10 ఐసోలేషన్ వార్డులు, ఒక డయాలసిస్ సెంటర్ వుందని చెప్పారు. వైద్యులను, సిబ్బందిని, పారామెడికల్ సిబ్బందిని నియమించాల్సి వుందన్నారు. తక్కువ సిబ్బందితో చక్కటి చికిత్స అందజేస్తున్న డైరక్టర్ డాక్టర్ వరప్రసాద్, ఇతర సిబ్బందిని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. పిపిఈ కిట్స్ ధరించి 6 గంటలు పనిచేయడం, ఓపికతో చికిత్స చేయడం వంటి ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. త్వరలోనే డాక్టర్లు, సిబ్బందిని నియమిస్తారని, మాస్టర్ ప్లాన్ ప్రకారం అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి రాష్ట్ర పర్యాటక శాఖ మాత్యులు ముత్తం శెట్టి శ్రీనివాస్ , విశాఖ పార్లమెంట్ సభ్యులు సత్యనారాయణ విశాఖ నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమని విజయనిర్మల, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కెకెరాజు, వెంకట్రావు ,విమ్స్ డైరెక్టర్ తదితరులు హాజరయ్యారు తదితరులు పాల్గొన్నారు.

## మహమ్మారి ముగిసినట్లు ఏ దేశం భావించవద్దు

### : డబ్ల్యూహెచ్‌వో



న్యూఢిల్లీ: కరోనా వైరస్ నేపథ్యంలో చాలా వరకు స్తంభించిన పలు దేశాల ఆర్థిక వ్యవస్థలు మళ్లీ గాడిలో పడుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ వార్నింగ్ ఇచ్చింది. ఆర్థిక వ్యవస్థ పునర్ ప్రారంభాన్ని స్వాగతిస్తున్నామని, కానీ కరోనా మహమ్మారి వెళ్లిపోయినట్లు భావించ కూడదు అని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొన్నది. కరోనా వైరస్ ఆనవాళ్లు బయటపడి 8 నెలల అవుతున్నదని, ప్రజలు చాలా నీరసించి ఉంటారని తాము అర్థం చేసుకోగలమని, కానీ ఏ ఒక్క దేశంలో కూడా మహమ్మారి అంతం అయినట్లు భావించకూడదని డబ్ల్యూహెచ్‌వో చీఫ్ టెడ్రోస్ తెలిపారు. వైరస్ అత్యంత సులువుగా వ్యాప్తి చెందుతున్నదని, ప్రాణాలను కాపాడడంలో, వైరస్‌ను నియంత్రిం చడంలో మనం అందరం సీరియస్‌గా ఉండాలన్నారు. కరోనా వ్యాప్తిని అరికట్టేందుకు సురక్షితమైన చర్యలు అమలు చేయాలని అన్ని దేశాలను డబ్ల్యూహెచ్‌వో కోరింది. బహిరంగ కూడికలను నియంత్రిం చాలన్నది. ఎక్కువగా వైరస్ బారినపడే అవకాశం ఉన్న వారిని రక్షించే చర్యలు చేపట్టాలన్నది. వైరస్‌ను ప్రపంచదేశాలు ఎంత నియంత్రిస్తే, ఆయా దేశాలు తమ వ్యాపారాన్ని మొదలుపెట్టవచ్చు అని టెడ్రోస్ పేర్కొన్నారు. ఎటువంటి నియంత్రణ లేకుండా ఆర్థిక వ్యవస్థలను ఓపెన్ చేయడం ప్రమాదానికి దారి తీస్తుందన్నారు. వైరస్ కాలం గడిచిపోయిందన్న భావనను ఈ దేశం కూడా చేయవద్దు అన్నారు.

## ఆ 13 మంది క్వారంటైన్‌లోనే.. మిగిలిన వారికే నెగెటివ్

న్యూఢిల్లీ : చెన్నై సూపర్ కింగ్స్‌కు ఊరట! గతవారం కరోనా బారిన పడిన ఆటగాళ్లు మినహా మిగతావారు సాధన చేసేందుకు అనుమతి లభించింది. తాజాగా నిర్వహించిన పరీక్షల్లో వీరికి నెగెటివ్ వచ్చింది. ఆ 13 మందికి మాత్రం 14 రోజుల క్వారంటైన్ తర్వాతే పరీక్షలు చేస్తారు. కాగా కొవిడ్-19 పాజిటివ్‌గా తేలిన 13 మంది సహా అందరికీ నెగెటివ్ వచ్చినట్టు ఇంతకుముందు వార్తలు వచ్చాయి. అవి అవాస్తవమని తాజాగా తెలిసింది. ధోనీసేన త్వరలోనే ప్రాక్టీస్ మొదలుపెట్టే అవకాశాలు ఉన్నాయి. పది రోజుల క్రితమే అన్ని జట్లూ దుబాయ్, అబుదాబికి వెళ్లిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే చెన్నై కూడా ఆగస్టు 21న దుబాయ్‌కి చేరుకుంది.

తొలుత అక్కడ ఆరు రోజులు క్వారంటైన్‌లో ఉన్న ఆ జట్టుకు పలుమార్లు నిర్వహించిన కరోనా పరీక్షల్లో పేసర్ దీపక్ చాహర్, బ్యాట్స్‌మన్ రుతురాజ్ గైక్వాడ్‌తో పాటు 11 మంది సహాయక సిబ్బందికి వైరస్ సోకినట్టు నిర్ధరణ అయింది. దీంతో ఆ జట్టు ఆటగాళ్లంతా మరో వారం రోజులు క్వారంటైన్‌లో ఉండాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలోనే సోమవారం 13 మందికి మినహా నిర్వహించిన తొలి పరీక్షలో అందరికీ నెగిటివ్‌గా వచ్చిందని సీఎస్కే మేనేజర్ కాశీ విశ్వనాథన్ వెల్లడించారు. సెప్టెంబర్ 3న మరోసారి నిర్ధరణ పరీక్షలు చేస్తారని, అందులో కూడా అందరికీ నెగిటివ్‌గా వస్తే తమ జట్టు సెప్టెంబర్ 5 నుంచే ప్రాక్టీస్ మొదలు పెడుతుందని ఆయన అన్నట్లు తెలిసింది.

## క్రీడాకారులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

**రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలసిన ధ్యాన్‌చంద్ అవార్డు గ్రహీత ఎన్.ఉషా**



విశాఖపట్నం : క్రీడాకారులకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలసిన అంతర్జాతీయ క్రీడాకారిణి (బాక్సింగ్, మహిళా విభాగం) ఎన్. ఉషానుద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలో ఉన్న క్రీడాకారులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందన్నారు. మహిళా విభాగం నుండి బాక్సింగ్ లో గత నెల 29వ తేదీన భారత రాష్ట్రపతి చే ఆన్ లైన్ లో ధ్యాన్ చంద్ అవార్డును ఎన్. ఉషా ఆన్ లైన్ లో స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి ఆమెను అభినందించారు. అంతర్జాతీయ స్థాయిలో నాలుగు సార్లు బంగారు పథకం, నాలుగు సార్లు సిల్వర్, మూడు సార్లు బ్రాంజ్ పథకాలను సాధించినట్లు ఆయన వివరించారు. జాతీయ స్థాయిలో బంగారు, సిల్వర్, బ్రాంజ్ పథకాలను సాధించినట్లు ఆయన చెప్పారు.

ఐ. వెంకటేశ్వరరావు కోచ్ గా విశాఖలోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా లోనే కోచింగ్ తీసుకున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ఆమె రైల్వే లో బాక్సింగ్ కోచ్ గా కొనసాగుతున్నారు. ఈ కార్యక్రమంలో సెట్విస్ సిఇఓ బి. శ్రీనివాసరావు, జిల్లా క్రీడా అధికారి ఎన్. సూర్యారావు, రాష్ట్ర బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి బి. లక్ష్మణ్ దేవ్, జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి బి. అప్పన్ రెడ్డి, ద్రోణాచార్య అవార్డు గ్రహీత, బాక్సింగ్ కోచ్ ఐ. వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## 'బాబు చివరకు పాల వ్యాపారాన్నీ వదల్లేదు'

**- ప్రభుత్వ సలహాదారు సజ్జల విమర్శలు**



అమరావతి: ఆంధ్ర ప్రదేశ్ ప్రతిపక్షనేత చంద్ర బాబు నాయుడుపై ప్రభు త్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శలు గుప్పించారు. చంద్రబాబు కుట్రలతో అధికారాన్ని చేపట్టారని, ఆయన స్వయం ప్రకటిత మేధావి వరుస ట్వీట్లలో చురకలంటించారు.'వెన్నుపోటుతో, అప్రజాస్వామిక పద్ధతుల్లో చంద్రబాబు పీఠమెక్కిన రోజు ఇది. ఏనాడూ చంద్రబాబు ప్రజల్లోంచి అధికారాన్ని తెచ్చుకోలేదు. ఎత్తులు, కుట్రలు, మేనెజ్‌మెంట్ వ్యవహారాలతో.. అనుకూల మీడియా చిత్రించిన స్వయంప్రకటిత మేధావిగా బండి ఈడ్చారు'అని సజ్జల సెటైర్లు వేశారు.

'తన 14 ఏళ్లపాలనలో ప్రజలు గుర్తించుకోదగ్గ ఒక పనీ చేయలేదు. విద్య, వైద్యం, ఆరోగ్య వ్యవస్థలను తన మనుషులకు, బినామీదార్లకు అమ్మేశారు. చివరకు పాలవ్యాపారాన్నీ గుప్పిట్లోకి తెచ్చుకున్నాడు. సంక్షోభ సమయాల్లో ప్రజలను వదిలేసి మీడియా విన్యాసాలతో చరిత్రహీనుడిగా మిగిలిపోయారు. పోరాటాలనుంచి ఎదిగిన నాయకుడు జగన్‌గారు. ప్రజలనుంచి అధికారాన్ని తెచ్చుకున్నారు. కరోనా ప్రపంచాన్ని అతలాకుతలం చేస్తున్నప్పటికీ సంక్షేమ పథకాలతో పరుగులు పెట్టించి ఆదర్శనీయంగా నిలిచారు. కుట్రల నాయుడుగారికీ, ప్రజా నాయకుడికీ తేడాను స్పష్టంగా ప్రజలు చూస్తున్నారు' అని సజ్జల పేర్కొన్నారు.

## వైయస్ వర్ధంతిని జయప్రదం చేయండి

**- ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్**



శ్రీకాకుళం : పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానీయుడు, స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 11 వ వర్ధంతి కార్యక్రమాలను శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సెప్టెంబర్ 2వ తేదీన ఎక్కడికక్కడ వైయస్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించాలని కోరారు.

ఆ మహానేత జ్ఞాపకాలను అన్ని వర్గాల ప్రజలు స్మరించుకునే విధంగా అన్ని నియోజక వర్గాలు, మండల స్థాయిలలో ఉదయం 9గంటలకు కార్యక్రమాలు చేయాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పళ్ళు, రొట్టెలు పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆయా కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు కూడా కొవిడ్-19 నిబంధనలు కచ్చితంగా పాటించాలని, ఈ విషయంలో మిగిలిన వారికి ఆదర్శంగా నిలవాలని కృష్ణ దాస్ పేర్కొన్నారు.

## ఈనెల 6వతేదీన యుపిఎస్‌సి పరీక్షా ఏర్పాట్లపై సమీక్షా సమావేశం



విశాఖపట్నం : జిల్లా కలెక్టర్ కార్యాలయపు సమావేశపు మందిరంలో ఎం.వేణుగోపాల్‌రెడ్డి, సంయుక్త కలెక్టర్ వారు ఈనెల 6వతేదీన యుపిఎస్‌సి న్యూఢిల్లీ వారు నిర్వహించు నేషనల్ డిఫెన్స్ అకాడమీ మరియు నావల్ అకాడమీ 1&11 2020 ఉద్యోగాలకు జరుపు రాత పరీక్ష ఏర్పాట్లు పై పరీక్షా కేంద్రాల చీఫ్ సూపర్ ఇన్టెన్డెంట్, ఇన్స్పెక్టింగ్ అధికారులు, రూట్ అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో మొత్తం 22 పరీక్షా కేంద్రాలలో 7782 అభ్యర్థులు హాజరగుదురని, పరీక్షా రెండు విడతలలో ఉదయం 10 గంటల నుంచి 12.30 వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి 4.30 గంటల దాకా జరుగునని, దీనికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేయడమైనదని తెలియజేశారు. పరీక్షా కేంద్రాలలో కోవిడ్ నిబంధనలు ప్రకారం పరీక్షా కేంద్రాల గడలు మరియు పరిసరాలలో శానిటైజేషన్ చేయుట, సిట్టింగ్ ఎరేంజ్‌మెంట్ చేయుట క్షుణ్ణంగా రివ్యూ చేసియున్నారు. అభ్యర్థులు సౌకర్యార్థం ఈనెల 6వతేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ బస్సులు నడుపబడతాయని తెలియజేశారు.

ఈ సమావేశంలో...

జిల్లా రెవెన్యూ అధికారి ఎ.ప్రసాద్, కలెక్టరేట్ సెక్షన్ పర్యవేక్షకులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో రెండోసారి కరోనా రాలేదు..

**ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సీఎస్ జవహర్ రెడ్డి**



విజయవాడ : ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటి వరకు ఓ వ్యక్తికి రెండోసారి కరోనా వచ్చిన కేసులు ఎక్కడా నమోదు కాలేదని ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సీఎస్ జవహర్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో కరోనా మరణాలను తగ్గించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, తమ ప్రణాళికలకు మంచి ఫలితాలు వస్తున్నాయని పేర్కొన్నారు. రోజుకి 10 వేలు కేసులు నమోదైనా.. మరణాల రేటు 1 శాతం కంటే తక్కువగా ఉందని వెల్లడించారు. ఎక్కువ కేసులు నమోడవుతున్న అన్ని రాష్ట్రాల కంటే ఏపీలో మరణాల రేటు తక్కువగా ఉందన్నారు. నెల్లూరు, ప్రకాశం, చిత్తూరు, శ్రీకాకుళం, పశ్చిమ గోదావరి జిల్లాలో కేసులు పెరుగుతున్నయని చెప్పారు. మంగళవారం విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో జవహర్‌రెడ్డి మాట్లాడుతూ.. సీరో సర్వేలెన్సు సర్వే 4 జిల్లాల్లో చేపట్టామన్నారు. 'అర్బన్ ప్రాంతాల్లోనే ఎక్కువ కేసులుంటున్నాయి. మిగిలిన 9 జిల్లాల్లో కూడా సీరో సర్వేలెన్సు సర్వే చేస్తున్నాం. మన రాష్ట్రంలో 30 రోజులకు కేసులు డబుల్ అవుతున్నాయి. ప్రకాశం, నెల్లూరులో వేగంగా డబుల్ అవుతున్నాయి. 96 శాతం కేసులు కంటైన్మెంట్ క్లస్టర్లలోనే వస్తున్నాయి. కరోనా సోకకుండా ప్రజలను చైతన్యం చేసేందుకు పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నాం. ప్రజల కోసం 104 కాల్ సెంటర్, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశాం. 204 హాస్పిటల్‌లో పేషెంట్లు ఉన్నారు. 217 హాస్పిటల్స్‌లో హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేశాం. 14 వేలకు పైగా ఫోన్కాల్లకు సమాధానం చెప్పాము. కొన్ని పత్రికల్లో వైద్యులను బాధ కలిగించేలా వార్తలు రాస్తున్నారు. ఓ ప్రధాన పత్రికలో ఖాళీల బోర్డులు పెట్టలేదని పచ్చి అబద్ధాలు రాశారు. ఇలాంటి ఘటనలు దురదృష్టకరం.' అని పేర్కొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com